రంజాన్ వేళలు ఇఫ్తార్ (ఆది) సా.6.18 సహరి (సోమ) ఉ.4.59

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు

ఆదివారం 2 మార్చి 2025 | 5





మంచు తెరలు..

పగలు ఎండలు దంచేస్తుంటే, అర్ధరాత్రి దాటాక ఉదయం దాకా దట్టమైన మంచు కురుస్తోంది. ఈ మిశ్రమ వాతావరణ పరిస్థితులు కొంతమందిని ఇబ్బంది పెడుతున్నాయి. ఇంకా కొద్దిరోజులు ఈ పరిస్థితి కొనసాగేలా ఉంది. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రులో గ్రామంలో గోదావరి చెంతన కనిపించిన దృశ్యాలివి.. - పెరవలి



ఐబీ చెన్నైతో తలపడుతున్న ఐటీ చెన్నై జట్టు

ఏఎస్ఆర్ టోర్నీ విజేత ఐటీ చెన్నై

- గొల్లవిల్లిలో ముగిసిన వాలీబాల్ పోటీలు
- మహిళా విజేత ఆంధ్రా జట్టు

7

చికెన్ తిందాం..రా!

చికెన్ లేదా.. నాకు అన్నం వద్దంటూ మారాం చేయని పిల్లలు అరుదు. నాకు లెగ్ పీస్ కావాలమ్మా అంటూ ముందే రిజర్వు చేసుకునే టీనేజర్లు.. చికెన్ ఫ్రై చేయనా, కర్రీనా అంటూ కిచెన్‌లోంచే ఆఫర్ ఇచ్చే ఇల్లాలు.. ఈలోగా హోటల్‌కెళ్లి దమ్ బిర్యానీ తిందామా అంటూ ఇంటాయన బంపర్ ఆఫర్. ఆదివారం వచ్చిందంటే.. మాంసాహారం తినే వారి ప్రతి ఇంట్లో ఓ చికెన్ మేళానే. పండగన్నా, ఫంక్షనన్నా చికెన్ వెరైటీస్‌తో మరో మెగా మేళా. బలం కోసం గుడ్లు తినండి.. ఓ సలహా. పౌష్టికాహారంలో గడ్డుదే తొలి మెనూ. ఒక్కే ఒక్క భయం అన్నిటినీ దూరం చేసేసింది.

బర్డ్‌ఫ్లూ వైరస్‌తో కోడిమాంసం, గుడ్ల వ్యాపారాన్ని కుప్పకూలేలా చేసింది. వైరస్‌తో కోళ్లు చనిపోయిన మాట వాస్తవం. కానీ దాని ప్రభావం మనుషులపై చూపలేదు. కేవలం భయాందోళనే చికెన్‌ను దెబ్బతీసింది. నెలరోజుల్లో కోట్లలో వ్యాపారం దెబ్బతింది. ఇప్పుడిప్పుడే మళ్లీ జనం చికెన్ వైపు మళ్లేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పరిశ్రమ కూడా ఉచిత చికెన్ మేళాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడానికి అనేక పట్టణాల్లో విస్తృత ప్రచారం చేసింది. మరి ఈ ఆదివారం ఆ ప్రభావం ఏ మేరకు ఉంటుందో చూడాలి.



- ఊరూవాడా పౌల్ట్రీ రంగం ప్రచారం
- బర్డ్‌ఫ్లూతో కోట్లతో నష్టపోయిన పరిశ్రమ
- ఉచిత మేళాలు గట్టెక్కిస్తాయనే ఆశలు
- కోలుకుంటేనే అనుబంధ వ్యాపారాలకూ జోరు
- ప్రస్తుతానికి మటన్, చేపలు, రొయ్యలదే హవా
- వేడుకల్లో 'మటన్' మెనూతో పెనుభారం
- చికెన్ ఉంటేనే నాన్‌వెజ్ ప్రియులకు పండగ

సండే 'స్పెషల్'

(అమలాపురం/అనపర్తి/పిఠాపురం/మండపేట/కొవ్వూరు-ఆంధ్రజ్యోతి)

బర్డ్‌ఫ్లూ వ్యాప్తి ప్రచారంతో దాదాపు నెల రోజులపాటు కోడిమాంసం, గుడ్లు వ్యాపారం పడిపోయింది. అధికారులు, వైద్యులు, పరిశ్రమకు చెందినవారు ఎంత అవగాహన కల్పించినా జనం చికెన్ తినేందుకు ఇష్టపడలేదు. కనీసం గుడ్లు తినాలన్నా భయపడే రోజులు కొనసాగాయి. ఇది పౌల్ట్రీ పరిశ్రమకు పెద్ద దెబ్బ. కేవలం భయాందోళన వల్ల జరిగిన భారీ నష్టమిది. పేదవర్గాలు సైతం కోడిమాంసం తినేందుకు ముందుకు రాలేదంటే దాని ప్రభావం ఏమేరకు చూపిందో అర్థం చేసుకోవచ్చు. తూర్పుగోదావరి జిల్లాలోని పెరవలి మండలం బర్డ్‌ఫ్లూ లక్షణాలతో కోళ్లు పెద్దఎత్తున చనిపోవడంతో ఈ విషయం తొలుత బయటకొచ్చింది. ఆ తర్వాత ఈ జిల్లాలో మరికొన్ని పౌల్ట్రీ ఫారాల్లోనూ బర్డ్‌ఫ్లూ లక్షణాలతో కోళ్లు చనిపోవడంతో వెంటనే కోడిమాంసం, గుడ్లు తినొద్దంటూ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కాకినాడ జిల్లాలో కూడా కొన్నిచోట్ల ఇదే పరిస్థితి తలెత్తడంతో కాకినాడ జిల్లాతోపాటు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోనూ కొంతకాలం చికెన్ తినొద్దంటూ కలెక్టర్లు ఆదేశించారు. ఇందులో కోనసీమ జిల్లాలో ఈ ప్రభావంతో చనిపోయిన కోళ్లు పెద్దగా లేవు. అలాగే ఈ మూడు జిల్లాల్లో పౌల్ట్రీల్లో పనిచేసే కూలీలకు శ్వాబ్ పరీక్షలు చేస్తే ఏ ఒక్కరికీ బర్డ్‌ఫ్లూ లక్షణాలు సోకలేదు. దీంతో వెంటనే కోడిమాంసం, గుడ్లు తినొచ్చంటూ అధికారులు, వైద్యులు చెబుతూ వచ్చారు. కానీ జనం మాత్రం చికెన్ అంటే భయపడుతూనే వచ్చారు. పౌల్ట్రీ పరిశ్రమ పెద్దలు కూడా రంగంలోకి దిగి ఉచిత చికెన్ మేళాలు నిర్వహించి ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాలకు జన స్పందన కూడా బావుంది. చికెన్, గుడ్ల కోసం అన్నిచోట్లా పెద్దఎత్తున జనం ఎగబడ్డారు. ఈ అవగాహన ఎంతవరకు ఫలిస్తుందో, దాని ప్రభావం ఏమేరకు ఉంటుందో వేచిచూడాలి.

చికెన్ షాపులు వెలవెల

బర్డ్‌ఫ్లూ ఎఫెక్టుతో చాలా చికెన్ షాపులు మూతపడ్డాయి. గత వారం నుంచే చాలామంది చికెన్ దుకాణాల్లో ఓమోస్తరుగా అమ్మకాలు చేస్తున్నారు. కొవ్వూరు పట్టణంలో సాధారణంగా 15 రోజుల్లో పది వేల కోళ్లు విక్రయించేవాడు. గత పక్షం రోజుల్లో కేవలం 500 కోళ్లను మాత్రమే విక్రయించాడంటే చికెన్ అమ్మకాలు ఏ స్థాయిలో పడిపోయాయో అర్థంచేసుకోవచ్చు. పిఠాపురంలో మరో చికెన్ షాపు నిర్వాహకుడు మాట్లాడుతూ తాను ఆదివారం నాడు 2వేల కిలోల వరకూ అమ్మేవాడినని, అది వంద కిలోలకు పడిపోయిందని వాపోయాడు. అలాగే కిలో చికెన్ స్కిన్‌లెస్ నెల కిందట రూ.220 వరకు విక్రయించగా, ప్రస్తుతం ప్రాంతాన్ని బట్టి రూ.150 నుంచి రూ.180 మధ్య అమ్ముతున్నారు. అయినాగానీ అమ్మకాలు అంతంత మాత్రమే.

ఫంక్షన్లలో మటన్ మెనూలు

బర్డ్‌ఫ్లూ కారణంగా చికెన్ విక్రయాలు తగ్గి అంతా మటన్, చేపలు, రొయ్యలు, పీతల వంటి వాటిపై పడ్డారు. ఫలితంగా వాటి ధరలు పెరిగిపోయాయి. మటన్ కిలో రూ.800 ఉండే ధర రూ.వెయ్యికి, కొన్నిచోట్ల రూ.1100 వరకు పెరిగిపోయింది. చేపలు, రొయ్యల ధరలూ అదేవిధంగా పెరిగిపోయాయి. ఇది పెళ్లిళ్ల సీజన్. వివాహ రిసెప్షన్లు ఉంటే నాన్‌వెజ్‌తోనే వంటకాలు సిద్ధం చేస్తున్నారు. ఇతర ఫంక్షన్లలోనూ నాన్‌వెజ్ వంటకాలే ఉంటున్నాయి. వీటి అన్నిటిపైనా చికెన్ ప్రభావం పడింది. ఆయా వేడుకల మెనూలో చికెన్‌ను కొందరు నామమాత్రంగా పెడితే, కొందరు పూర్తిగా మటన్, చేపలు, రొయ్యల వంటకాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. వెళ్లిన వారు కూడా మటన్‌పైనే మక్కువ చూపడంతో ఆమేరకు తగిన పరిమాణంలో సిద్ధం చేయాల్సి వస్తోంది. దీంతో ఆయా వేడుకల ఖర్చు తడిసిమోపెడవుతోంది. ఇది ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్టుంది.



పుట్టగొడుగులకూ డిమాండే

అమలాపురం రూరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): బర్డ్‌ఫ్లూ దెబ్బకు చికెన్ వినియోగదారులు తగ్గిపోయారు. మార్కెట్‌లో ఉదయం వేలాడదీసిన కోళ్ల అమ్మకాలు రాత్రి అయినా పూర్తికాని పరిస్థితి. మార్కెట్‌లో ప్రస్తుతం చేపలు, మటన్ అమ్మకాలు పెరిగినమాట వాస్తవమే. గోదావరి, సముద్రపు చేపల ధరలతోపాటు మటన్ రేటు కూడా పెరిగిపోవడంతో అందరూ కొనుగోలు చేయలేని పరిస్థితి. దీంతో మాంసాహార ప్రియులుతక్కువ ధరకు దొరికే మష్రూమ్స్ (పుట్టగొడుగులు) లేదా పన్నీర్ వంటకాలపై దృష్టి సారించారు. మార్కెట్‌లో పన్నీర్ రూ.90 నుంచి రూ.100కు విక్రయిస్తున్నారు. మష్రూమ్స్ ప్యాకెట్ రిటైల్‌గా రూ.20కే దొరుకుతుండడంతో మాంసాహార ప్రియులు తమ వంటకంగా పుట్టగొడుగులను ఎంచుకున్నారు. ఈ రెండు వంటకాలు వేటికవే ప్రత్యేకం కావడంతో ఆదివారం తక్కువ . ఖర్చుతోనే విందు చేసుకుంటున్నారు.



పిఠాపురంలో చికెన్ మేళా

హోటళ్లలో బెటర్.. ఫాస్ట్‌ఫుడ్‌లన్నీ మటాష్

సాధారణంగా హోటల్ ఫుడ్ ఇష్టపడేవారంతా చికెన్‌తో పదుల సంఖ్యలో చేసే వెరైటీల కోసమే వెళతారు. బిర్యానీల్లోనూ ఎన్నో వెరైటీలు. బర్డ్‌ఫ్లూతో చికెన్ వంటకాలపై తీవ్ర ప్రభావం పడింది. ఇప్పుడిప్పుడే చికెన్ బిర్యానీలు, వంటకాలకు కాస్త గిరాకీ తగులుతోందని, అది కూడా నాణ్యతలో పేరున్న హోటళ్లకే పరిమితమని ఒక హోటల్ నిర్వాహకుడు తెలిపాడు. కేవలం చికెన్, గుడ్లతోనే ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు నడుస్తాయి. అవన్నీ నెలరోజులుగా బేరం లేక మూలనపడ్డాయి. బహుశా వారం పదిరోజుల్లో సాధారణ స్థితి నెలకొంటుందని వారు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

గుడ్డిలో మెల్ల... గుడ్డు ధర

బర్డ్‌ఫ్లూ ప్రభావంతో కోళ్ల పరిశ్రమ అతలాకుతలం అవుతున్న తరుణంలో గుడ్ల ఎగుమతులపై తొలుత ప్రభావంపడినా మెల్లమెల్లగా ఎగుమతులు ఊపందుకున్నాయి. నెలరోజుల కిందట రూ.4 దిగువకు చేరుకున్న గుడ్డు ధర ప్రస్తుతం రూ.4.80కు చేరుకోవడంతో రైతులు ఊపిరిపీల్చుకుంటున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చాలా ప్రాంతాల్లో కోళ్లకు నష్టం లేకపోయినా వినియోగం తగ్గడంతో తీసేయాల్సిన లేయర్ బ్యాచ్‌లు బయటకు వెళ్లక రైతులపై భారం పడుతోంది.

చికెన్ మేళాలు ఉపకరిస్తాయా..

కోడిమాంసం కూర గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో ఉడికించి తింటే ఒకవేళ వైరస్ లక్షణాలు ఉన్నా ఏమీ కాదని వైద్యులు చెబుతున్నారు. గుడ్లు కూడా పూర్తిగా ఉడకబెట్టుకుని లేదా వండుకుని తినొచ్చని చెప్పారు. పౌల్ట్రీ సంఘాలు కూడా రంగంలోకి దిగి ఉచిత చికెన్, గుడ్లు మేళాలు నిర్వహించగా, జనం వాటి కోసం పెద్దఎత్తున ఎగబడ్డారు. ఇది పూర్తి సానుకూల పరిస్థితి ఉంటుందనే ఆశాభావంతో వారంతా ఉన్నారు.

తొలిరోజు ప్రశాంతం



అమలాపురంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు

- జిల్లాలో 40 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు
- 13,230మంది హాజరు
- 761మంది గైర్హాజరు

అమలాపురం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. జిల్లాలో 40 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పలు పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వనుము సోమేశేఖరరావు పరిశీలించారు. తొలిరోజు తెలుగు, సంస్కృతం, హిందీ పరీక్షలను నిర్వహించగా 13,991మంది విద్యార్థులకుగాను 13,230మంది హాజరయ్యారు. 761మంది గైర్హాజరైనట్టు జిల్లా విద్యాధికారి తెలిపారు.

నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్కు ఏర్పాటు

- కలెక్టర్ మహేష్‌కుమార్



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలో నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా పారిశ్రామిక పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. ఒక్కో నియోజకవర్గానికి 5 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంగల స్థలాలను ఒకేచోట గుర్తించాలని ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ జోనల్ మేనేజర్, రెవెన్యూ అధికారులతో పార్కుల భూసేకరణపై కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంస్థ ఎన్నో పథకాలను అందిస్తుందన్నారు. వేలాదిమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందన్నారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. జిల్లా పారిశ్రామికాభివృద్ధిలో మహిళలను భాగస్వాములు చేసేలా ప్రతి నియోజకవర్గంలోను రోడ్డు మార్గంగల ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలన్నారు. వారంరోజుల్లో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ టి.నిషాంతి, డీఆర్వో బీఎల్ఎన్ రాజకుమారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వీకేపీ ప్రసాద్, ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ జోనల్ మేనేజర్ ఎ.రమాణారెడ్డి, ఆర్డీవోలు కె.మాధవి, పి.శ్రీకర్ పాల్గొన్నారు.

రైల్వేలైన్ పనులు వేగవంతం చేయాలి: జేసీ

అమలాపురం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ పనులు వేగవంతం చేయాలని జేసీ టి.నిషాంతి ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం జేసీ చాంబర్‌లో రైల్వే, రెవెన్యూ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. రైల్వేలైన్ ఏర్పాటులో భూసేకరణ, నష్టపరిహారాల చెల్లింపు, నష్టపరిహారాల పెంపుపై తీసుకున్న చర్యలు, నూతన ఎలైన్‌మెంట్ సమగ్ర కార్యాచరణ నివేదికలు తదితర అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ నిషాంతి మాట్లాడుతూ రైల్వే, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకుసాగాలన్నారు. మళ్లీ భూసేకరణ పూర్తయినప్రాంతాల్లో నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు.అయినవిల్లి,అమలాపురం రూరల్ మండల గ్రామాల్లో రైల్వేలైన్‌కు సంబంధించి భూసేకరణ పూర్తయిందన్నారు. రైల్వేలైన్ నిర్మాణం పూర్తయితే కాకినాడనుంచి విజయవాడకు ప్రత్యామ్నాయ రెండో రైలుమార్గం అమలాపురం మీదుగా ఏర్పడుతుందన్నారు. సమావేశంలో రైల్వేశాఖ చీఫ్ ఇంజనీర్ కె.సూర్యనారాయణ, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ఎ్రాభద్దయ్య, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ పి.అర్జునరావు, డీఆర్వో బీఎల్ఎన్ రాజకుమారి, ఆర్డీవోలు పి.శ్రీకర్, కె.మాధవి, ఉపతహశీల్దార్ ఏసుబాబు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా జనసేన ఆవిర్భావ సభ



పిఠాపురం మండలం చిత్రాడ శివారులో జనసేన ఆవిర్భావ సభా ప్రాంగణంవద్ద వేదిక నిర్మాణానికి భూమి పూజ అనంతరం జనసేన నేతలతో మంత్రి నాదెండ్ల

- వేదిక నిర్మాణ పనులకు మంత్రి నాదెండ్ల భూమి పూజ

కాకినాడలో జనసేన ఆవిర్భావ సభ సన్నాహక సమావేశం 7

పిఠాపురం/పిఠాపురంరూరల్, మార్చి1(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఏర్పాటు చేస్తున్న జనసేన ఆవిర్భావ సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం చిత్రాడ శివారు ఎస్‌బీ వెంచర్స్‌లో ఈనెల 14న నిర్వహించనున్న జనసేన ఆవిర్భావ సభ ఏర్పాట్లకు శనివారం సాయంత్రం శ్రీకారం చుట్టారు. సభా ప్రాంగణం వద్ద వేదిక నిర్మాణ పనులకు నాదెండ్ల, ప్రజాప్రతినిధులు, నాయకులు భూమిపూజ నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు జరిపించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో లభించిన ఈ విజయం ప్రజల కోసమేనని, అదే అంకితభావంతో నిరంతరాయం పనిచేస్తామని సభ ద్వారా తెలియజేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి మేలు జరిగేలా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు పనిచేస్తారన్నారు. రాష్ట్ర ప్రజలకు విజయాన్ని అంకితం చేసేలా సభ ఉంటుందన్నారు. ఆవిర్భావ సభకు ఏర్పాట్లు అన్నీ పకడ్బందీగా ఉండాలన్నారు. 50 ఎకరాల విస్తీర్ణంలో సభను ఏర్పాటు చేయనున్నట్లు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్, శాసనమండలి ప్రభుత్వ విప్ హరిప్రసాద్, కుడా చైర్మన్ తుమ్మలరామస్వామి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, టిడ్కో చైర్మన్ అజయకుమార్, పిఠాపురం జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కల్యాణం శివశ్రీనివాసరావు, శాసనసభ ప్రభుత్వ విప్‌లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, అరవ శ్రీధర్, నేతలు కడారి తమ్మయ్యనాయుడు, మురాలశెట్టి సునీల్‌కుమార్ పాల్గొన్నారు.



ఒకటా.. రెండ్రోజులా..

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపే వేరు
- పోలైన ఓట్లలో 51 శాతం ప్రాధాన్యత ఓట్లు లభిస్తే విజేతే
- కాకుంటే ప్రాధాన్యత క్రమంలో గంటల తరబడి లెక్కించాలి
- బ్యాలెట్ పత్రాలు సరిపోల్చుకుని లెక్కించాల్సి ఉన్నందున భారీ జాప్యం
- గత అనుభవాలు చెబుతున్నది ఇదే
- రేపే ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

సాధారణ ఎన్నికలు అలా..

ఐదేళ్లకొకసారి జరిగిన సాధారణ ఎన్నికల్లో ఓటేసేందుకు చాలాకాలం నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వాడుతున్నారు. పోలింగ్‌లో వేగం పెంచడం, ఓటర్లకు ఏ సమస్య లేకుండా పారదర్శ కంగా తాము ఎవరికి ఓటేసిందనే విషయం ఒక స్పష్టత వచ్చేలా ఈ పోలింగ్ యంత్రాలను వినియోగిస్తున్నారు. కౌంటింగ్ విషయానికి వచ్చేసరికి వేలల్లో ఉండే ఓట్ల లెక్కింపు గంటల్లో పూర్తవుతుంది. ఆ వెను వెంటనే ఫలితం వెల్లడవుతుంది.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఇలా..

ఈ ఎన్నిక ఆసాంతం ప్రాధాన్యత క్రమంలో లభించే ఓట్లను బట్టే ఫలితం ఆధారపడి ఉంటుంది. సాధారణ ఎన్నికల మాదిరిగా కాకుండా ఈ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలను వినియోగిస్తారు. ఇంతకు ముందున్న పాతకాలం నాటి పద్ధతే పోలింగ్‌లో అమలవుతుంది. ఓట్ల లెక్కింపులోను నానా తంటాలు పడాల్సిందే. గంటలకు బదులుగా రోజుల తరబడి ఓట్ల లెక్కింపు జరుగుతూనే ఉంటుంది.

(ఏలూరు/అమలాపురం-ఆంధ్రజ్యోతి)

పట్టభద్రుల నియోజకవర్గ పోలింగ్ ముగిసింది. ఇక మిగిలిందల్లా ఓట్ల లెక్కింపు. ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థులకు ప్రాధాన్యత క్రమంలో ఓటు వేస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు అసలు ప్రాధాన్యత ఓటు అంటే ఏమిటి, మొదటి ప్రాధాన్యత ఓటు, ఇతర ప్రాధాన్యత ఓట్లకు తేడా ఏమిటి, ఈ ఓట్లు ఏవిధంగా లెక్కిస్తారు. అసలు విజేతగా గెలవాలంటే అభ్యర్థికి రావాల్సిన ఓట్లు ఎన్ని. లెక్కింపు ప్రక్రియ ఎలా ఉంటుంది.. అనే ప్రశ్నలే అటు ఓటు వేసిన వారికి, ఇటు ఫలితం కోసం ఎదురుచూసే వారికి ఎన్నో సందేహాలు. మామూలుగా సాదాసీదాగానే ఎలక్ట్రానిక్ యంత్రాలతో కౌంటింగ్ పూర్తి చేస్తే గంటల వ్యవధిలోనే ఫలితం వస్తుంది. కాని ప్రాధాన్యత ఓటును పరిగణనలోకి తీసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లను లెక్కించాల్సి ఉంది. మొదటి ప్రాధాన్యత ఓట్లు ఏ అభ్యర్థికి పోలైన ఓట్లలో 50 శాతానికి మించి వస్తాయో ఆ అభ్యర్థి గెలిచినట్టుగా తేలుస్తారు. ఓటు వేసిన వారి పోలైన ఓట్లలో చెల్లుబాటు అయిన ఓట్లనే పరిగణనలోకి తీసుకుంటారు. అలా ఆ ఓట్లలో సగాని కంటే ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా ఆ అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. ఉదాహరణకు మొత్తం పోలైన ఓట్లు 2 లక్షల 14 వేలు చెల్లుబాటు అయితే విజేతకు లక్షా ఏడువేల ఒక ఓటు వచ్చినా సరిపోతుంది. అలా వస్తేనే మొదటి ప్రాధాన్యత ఓటుతో ఈ అభ్యర్థి గెలుపొందిన ట్టు అవుతుంది. ఒకవేళ మొదటి ప్రాధాన్యత ఓటుతో ఈ మైలురాయి అధిగమించకపోతే ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభి స్తారు. గెలుపు కోటాకు సరిపోయినన్ని ఓట్లు ఎవరికైతే వస్తాయో అప్పటి వరకు మిగతా ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఈ విధంగా మొదటి ప్రాధాన్యత ఓటు తర్వాత రెండవ ప్రాధాన్యత ఓటును లెక్కిస్తారు. అయితే పోటీ చేసిన అభ్యర్థుల్లో అందరికన్నా మొదటి ప్రాధాన్యత ఓటు తక్కువ వచ్చిన అభ్యర్థి నుంచి ఈ ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆరోహణ క్రమంలో అభ్యర్థులు సాధించిన మొదటి ప్రాధాన్యత ఓట్ల జాబితాను తయారు చేస్తారు. ఇలా చివరి అభ్యర్థికి రెండో ప్రాధాన్యత ఓటు ఎవరు వేశారని ఓట్లను లెక్కించి ఆ ఓట్లను ఆయా అభ్యర్థులకు జమ చేస్తూ వస్తారు. ఇలా కింద నుంచి పైవరకు ఇదే తరహాలో లెక్కించి ఈ ఓట్లను కలుపుతూ చివరి అభ్యర్థులను ఎలిమినేట్ చేస్తూ వెళ్తారు. ఒకవేళ ద్వితీయ ప్రాధాన్యత ఓట్లలోను మెజార్టీ ఓట్ల మార్కుకు ఏ అభ్యర్థి చేరకపోతే తృతీయ ప్రాధాన్యత ఓట్లను గణించి ఆ అభ్యర్థికి జమ చేస్తూ వస్తారు. అప్పటికీకాకపోతే నాల్గవ ప్రాధాన్యం ఇలా మెజార్టీ మార్కు సంఖ్యను ఏదో ఒక అభ్యర్థికి చేరేవరకు ఎలిమినేట్ ప్రక్రియ అనేది సాగుతూనే ఉంటుంది. దాంతో మొదటి ప్రాధాన్యంతోపాటు ఇతర ప్రాధాన్యత ఓట్లు కీలకమే.

ఇప్పటికే ఎడతెగని ఉత్కంఠ

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు ఏ రకంగా స్పందించారనే ఉత్కంఠ అందరి అభ్యర్థుల్లోను నెలకొంది. తెలుగుదేశం అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు మధ్యే ఫలితం తేలబోతుందని భావిస్తున్నారు. సోమవారం జరిగే కౌంటింగ్ ప్రక్రియ సాధారణ ఎన్నికలకంటే భిన్నంగా ఉండబోతుండడంతో టెన్షన్ నెలకొంది. ఈసారి జరిగిన పోలింగ్ సరళిని బట్టి చూస్తే మొదటి ప్రాధాన్యతలోనే అభ్యర్థి గెలుపోటములు తేలబోతున్నాయని భావిస్తున్నారు. గత అనుభవాలను చూస్తే దాదాపు 14 గంటల తర్వాత గాని లెక్కింపు ప్రక్రియ ఒక కొలిక్కిరాదు. లేదా 36 లేదా 48 గంటలపాటు సాగే అవకాశం లేకపోలేదు.

ఒడిశా వనదేవతకు...

- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఒడిశా, ఆంధ్రా అధికారులు
- వేలల్లో తరలిరానున్న ఆంధ్రా, ఒడిశా భక్తులు

ఆంధ్రా మన్యంలో ఉత్సవాలు



● రేపటి నుంచి మన్నెం కొండ జాతర ప్రారంభం



జాతర ఉత్సవంలో పాల్గొన్న ఆంధ్రా, ఒడిశా భక్తులు (ఫైల్)

మోతుగూడెం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం పరిధిలో పొల్లూరు అనే గ్రామం ఉంది. ఇది ఒడిశా సరిహద్దులో ఉండడంతో ఆ రాష్ట్ర ఉత్సవాలను మన రాష్ట్రంలోనూ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. నిజంగా ఆశ్చర్యాన్ని కలిగించే విషయం. కానీ ఇది నిజం. వివరాల్లోకి వెళితే... పొల్లూరు ప్రాంతంలో దట్టమైన అడవుల్లో ఉన్న జలపాతం వద్ద ఈ ఉత్సవాలను ఘనంగా జరుపుతారు. అదీ కూడా మన ప్రాంతంలో ఒడిశా ప్రభుత్వం నిర్వహించడం విశేషం. మన్నెంకొండ జాతరగా పిలిచే ఈ ఉత్సవానికి ఒక ప్రత్యేకత ఉంది. రెండేళ్లకు ఒకసారి ఒడిశా ప్రజలు జాతరను మన రాష్ట్రంలో నిర్వహిస్తుండడం పూర్వకాలం నుంచి వస్తున్న సంప్రదాయం. మల్కనగిరి ప్రాంతానికి చెందిన వనదేవత మన మోతుగూడెం ప్రాంతంలో ఉన్న పొల్లూరు వద్ద ఉన్న జలపాతం వద్దకు తెచ్చి స్నానాలు ఆచరించే ఆచారం ఉండేది. ఈ క్రమంలోనే అక్కడ ప్రజలు ఇలా ప్రతి రెండేళ్లకు ఒకసారి వచ్చే ఒక గడియల్లో ఇక్కడ జలపాతం వద్ద తీసుకొని వస్తారు. ఆ వనదేవతను ఇలా తీసుకువచ్చి రాత్రంతా ప్రత్యేకపూజలు చేసి జాగారం చేస్తారు. దీన్నే మన్నెంకొండ జాతరగా పిలుస్తారు. పలు ప్రాంతాలకు చెందిన గిరిజనులను వచ్చి వనదేవతను పల్లకీలో మేళతాళాలతో భారీ ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ ఉన్న సీలేరు నదిని దాటి పొల్లూరుకి తెస్తారు. ఈ జాతర హంగామా ఒడిశాలో ఫిబ్రవరి 11న ప్రారంభమై మార్చి 12వ తేదీతో ముగిస్తుంది. అయితే ఇక్కడ కూడా ఈ ప్రాంత వాసులు వారం రోజుల పాటు వనదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

● లక్ష బలి యాత్ర

జాతర వద్ద లక్షపల్లి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఈ సందర్భంగా మేకలు, కోళ్లను దేవతకు నైవేద్యంగా సమర్పిస్తారు. దాదాపు లక్ష మూగ జీవులను బలి ఇవ్వనున్నారు.

బంగారు చేప దర్శనమిస్తుందని నమ్మకం



అమ్మవారిని తీసుకొస్తున్న దృశ్యం (ఫైల్)

జాతరకు వచ్చే భక్తులకు ఇక్కడ జలపాతంలో బంగారు చేపదర్శన మిస్తుందని నమ్ముతారు. అంటే శబరిమలలో అయ్యప్ప భక్తులకు మకరజ్యోతి ఎలా కనిపిస్తుందో అలాగే ఇక్కడికి వచ్చేవారికి జలపాతంలో బంగారు చేప కనిపిస్తుంది. అందుకే వేలాదిగా భక్తులు తరలివస్తారు. మోతుగూడెం ఎస్‌ఐ శివనారాయణ మాట్లాడుతూ భక్తులకు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 300 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. మల్కన్‌గిరి తహసీల్దార్ నీలకంఠ బోర్, కలిమెలల తహశీల్దార్ సత్యగురు, లోయర్ సీలేరు ఏపీ జెన్‌కో సెక్యూరిటీ హెడ్‌గార్డ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సీలేరు నదిపై ఫ్లోటింగ్ జెట్ బ్రిడ్జి



పొల్లూరులోని సీలేరు నదిపై ఫ్లోటింగ్ జెట్ బ్రిడ్జిను ఏర్పాటు చేశారు. ఈనెల 3న మన్నెం కొండ జాతర జరుగుతున్న దృష్ట్యా రెండోసారి అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. దాదాపు 20 వేల మంది భక్తులు ఒడిశా, ఆంధ్రా సరిహద్దు ప్రాంతాల నుంచి రానున్నారు. దీంతో ఒడిశా ప్రభుత్వం ఏకో టూరిజం కింద ఫ్లోటింగ్ జెట్ బ్రిడ్జిని ఏర్పాటు చేసినట్టు ఒడిశా అధికారులు తెలిపారు. అలాగే సోమవారం జరిగే జాతర ఏర్పాట్లను ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి ఐటీడీఏ పీవో దుర్యోధన బోయ్ బృందం పరిశీలించింది.

నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

● 30 రోజుల పాటు కఠిన నిష్టతో ముస్లిం సోదరుల నమాజ్‌లు



మామిడికుదురులో సిద్ధమైన మసీదు

కాకినాడ సిటీ /మామిడికుదురు, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ముస్లింల పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ఉమ్మడి తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. శనివారం సాయంత్రం ఆకాశంలో నెలవంక కనిపించడంతో దీక్ష చేపడతారు. ఈ నెల 30వ తేదీ వరకు దీక్షలు జరుగుతాయి. ప్రతిరోజూ తెల్లవారు జామున 4.30 గంటలకు సహరీతో ప్రారంభమై , తిరిగి సాయంత్రం 6.20 గంటలకు ఇఫ్తార్‌తో ముగుస్తుంది. దీక్షల్లో భాగంగా ముస్లిం సోదరులంతా ఐదు పర్యాయాలు నమాజ్, ప్రార్థనలు చేసి రాత్రికి ఖురాన్‌ను పఠిస్తారు. పేద, ధనిక, చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా మహిళలు సైతం ఉపవాసాలు చేస్తారు.

ప్రజలను మోసగించే బడ్జెట్

● ఏపీలో నిధులు లేకున్నా భారీగా లెక్కలు ● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



అంబాజీపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

అంబాజీపేట, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ప్రజలను మోసగించే విధంగా ఏపీలో నిధులు లేనప్పటికీ బడ్జెట్‌లో లెక్కలు మాత్రం భారీగా చూపారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో కామ్రేడ్ నేలపూడి సూరన్న 30వ వర్ధంతి కార్యక్రమంలో రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సూరన్న స్వగృహం వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె.సత్తిబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. పేదల అభ్యున్నతికి భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తోందన్నారు. కమ్యూనిస్టు భావజాలం ఉనికి పుచ్చుకున్న కామ్రేడ్ సూరన్న చిన్న, సన్నకారు రైతులను, కౌలు రైతుల ప్రయోజనాల కోసం ప్రారంభించిన ఉద్యమం భూమి కోసం, భుక్తి కోసం పోరాడే శక్తి ఎర్రజెండా నాయకత్వం కమ్యూనిస్టు నాయకుడిగా కార్మిక ఉద్యమానికి ఒక ప్రభంజనమై జ్వలించారన్నారు. అంబాజీపేటలో కమ్యూనిస్టు పార్టీకి మంచి ఆదరణ ఉందని, మృతిచెందిన ప్రతి కామ్రేడ్ కుటుంబం నుంచి ఒక్కరైన ఎర్రజెండాను పట్టుకుని కామ్రేడ్ ఆశయాలను కొనసాగించాలని ఆయన సూచించారు. దేశం గర్వించే రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర జరుగుతోందన్నారు. 1925 డిసెంబరు 26న కాన్పూర్ నగరంలో సీపీఐ ఆవిర్భవించిందని, ఈ ఏడాది డిసెంబరు 26 నాటికి శతవసంతాలు పూర్తవుతుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో శత వార్షికోత్సవం కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. అలాగే డిసెంబరు 24, 25వ తేదీల్లో విజయవాడలో జరిగే అంతర్జాతీయ సెమినార్‌కు 40 దేశాల నుంచి కమ్యూనిస్టులు, సోషలిస్టులు, దేశంలోని వామపక్ష మేధావులు హాజరవుతారన్నారు. తొలుత సూరన్న చిత్రపటం వద్ద సీపీఐ నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబాజీపేటలో ఎర్ర జెండాలతో ర్యాలీ నిర్వహించారు. సూరన్న కుటుంబ సభ్యులు కామ్రేడ్ నేలపూడి నాగభూషణం రచించిన కామ్రేడ్ సూరన్న జీవిత చరిత్ర పుస్తకాన్ని రామకృష్ణ ఆవిష్కరించారు. డేగా ప్రభాకరరావు, తాటిపాక మధు, చెల్లుబోయిన కేశవశెట్టి, దేవ రాజేంద్రప్రసాద్, పితాని ఆనందరావు, నేలపూడి స్టాలిన్‌బాబు, సుందరయ్య, గిరి పాల్గొన్నారు. అలాగే జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, పలువురు సూరన్న చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

మైనార్టీ యువతకు జాబ్‌మేళాలు

అమలాపురం టౌన్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): సీడాప్ ఆధ్వర్యంలో మైనార్టీ యువతకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్టు ఆ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకుడు ఎం.సునీల్‌కుమార్ తెలిపారు. అన్ని జిల్లాల్లో ఈనెల 4, 14, 18, 28 తేదీల్లో జరుగుతాయన్నారు. మైనార్టీ వర్గాలకు చెందిన యువత పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. ఈనెల 4న జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అమలాపురం మిరియం డిగ్రీ కళాశాల, ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల, 14న కాకినాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, పి.గన్నవరం ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఐ ఈఎస్ డిగ్రీ కళాశాల, రామచంద్రపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో. 18న కాకినాడ ప్రభుత్వ ఐటీఐ కళాశాల, పిఠాపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, కొత్తపేట వీకేవీప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజోలు డిగ్రీ కళాశాల, 28న పెద్దాపురం న్యాక్ ట్రైనింగ్ సెంటర్ (సామర్లకోట), ప్రత్తిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఏలేశ్వరం), మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో జాబ్‌మేళాలు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 9849901141 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

నేడు, రేపు పలు రైళ్ల రద్దు

● ట్రాక్ ఆటోమెటిక్ సెక్షన్ పనులే కారణం

సామర్లకోట, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): విజయవాడ రైల్వే డివిజన్‌లో సామర్లకోట రైల్వే ఇంజనీరింగ్ సెక్షన్ పరిధి కడియం - ద్వారపూడి - అనపర్తి మధ్య ట్రాక్ ఆటోమెటిక్ సెక్షన్ పనులు జరుగుతున్నందున సామర్లకోట మీదుగా అటు విజయవాడ, ఇటు విశాఖకు వెళ్లాల్సిన పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్టు రైల్వే ఉన్నతాధికారులు శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

●17239 నెంబరు గల గుంటూరు - విశాఖ మధ్య నడుస్తున్న సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఆదివారం తాత్కాలికంగా రద్దు.

●17240 నంబరు గల విశాఖ - గుంటూరు మధ్య నడుస్తున్న సింహాద్రి ఎక్స్‌ప్రెస్ 2,3 తేదీలలో తాత్కాలికంగా రద్దు.

●12805 నంబరు గల విశాఖ-లింగంపల్లి మధ్య నడుస్తున్న జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఆదివారం తాత్కాలికంగా రద్దు.

● 12806 నంబరు గల లింగంపల్లి-విశాఖ మధ్య నడుస్తున్న జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 3వ తేదీ (సోమవారం) తాత్కాలికంగా రద్దు చేశారు. ప్రయాణికులు ప్రత్యామ్నాయ రైళ్ల ద్వారా ప్రయాణాలు కొనసాగించాలని రైల్వే అధికారులు కోరారు.

విద్యార్థుల వికాసానికి 'సవిస్కర్' దోహదం

● నన్నయ వర్శిటీ వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, మార్చి1(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల వాస్తవ ప్రపంచ అంతర్ దృష్టితో విద్యార్థులను సవిస్కర్ వంటి వేదికలు సన్నద్ధం చేస్తాయని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. వర్శిటీలోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఉత్సవం సవిస్కర్-2025ను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీసీ మాట్లాడుతూ ఇంట్లో అమ్మ దగ్గర నుంచి మేనేజ్‌మెంట్ నేర్చుకోవాలని అన్నారు. ప్రాక్టికల్ లెర్నింగ్, ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్, నైపుణ్యాభివృద్ధి, నెట్‌వర్కింగ్ అవకాశాలు, వ్యవస్థాపక మనస్తత్వం, కాన్ఫిడెన్స్ బిల్డింగ్, వ్యాపార పోకడలు, సాంకేతికత బహిర్గతం, రెజ్యూమ్, కెరీర్ అవకాశాలను మెరుగుపరచడంపై విద్యార్థులు దృష్టిసారించాలన్నారు. గెయిల్ ఇండియా లిమిటెడ్ రాజమండ్రి హెచ్‌ఆర్ మేనేజర్ వైవీఎస్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎల్‌ఐసీ సీనియర్ మేనేజర్ కె.సంధ్యారాణి మాట్లాడుతూ ఆధునిక కాలంలో అన్నిరంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, వాటిని అవగాహన చేసుకుంటూ అభివృద్ధి దిశగా విద్యార్థులు అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో నన్నయ వర్శిటీ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి ఎన్.ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీలు నిర్వహించారు.

సత్యదేవా నర్సరీని సందర్శించిన ఫారెస్ట్ అకాడమీ బృందం

కడియం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కడియపు లంక పుల్లా చంటియ్య-సత్యదేవా నర్సరీని శనివారం తెలంగాణా రాష్ట్ర ఫారెస్టు అకాడమీ బృందం సందర్శించింది. బృందానికి నర్సరీ ఎండీ పుల్లా పెదసత్యనారాయణ స్వాగతించారు. నర్సరీలో వివిధ రకాల మొక్కలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారెస్టు అకాడమీ ఏసీడీపీ రామ్మోహనరావు మాట్లాడుతూ దేశవిదేశీ ఉద్యానవన సంపద ఒకేచోట నిక్షిప్తమై ఉందన్నారు. రాజమహేంద్రవరం ఫారెస్టు హెడ్ ఆనందరావు, 25వ బ్యాచ్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఉన్నారు. మొక్కల అధ్యయనం కోసం వచ్చామన్నారు. కార్యక్రమంలో మెర్ల కృష్ణ తదితరులు ఉన్నారు.



సత్యదేవానర్సరీని సందర్శించిన తెలంగాణా ఫారెస్టు అకాడమీ బృందం

గోవిందనామస్మరణతో మార్మోగిన వాడపల్లి

- వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం
- స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.50లక్షలు



వాడపల్లి వెంకన్న ఆలయంలో అన్నదానం వద్ద క్యూలైన్లలో వేచియున్న భక్తులు

ఆత్రేయపురం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తజనం పోటెత్తారు. వేకువజామునే స్వామి వారికి సుప్రభాతసేవ, నీరాజన మంత్రపుష్పం, ఐశ్వర్యలక్ష్మీహోమం, బాలబోగం తదితర కార్యక్రమాలను, శాస్త్రోక్తంగా నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి తిరువీధులలో ఏడు ప్రదక్షణలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భారీ క్యూలైన్లలో స్వామివారిని దర్శించుకున్న భకులు తులాభారా లు, కానుకలు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. కాకినాడకు చెందిన కూచిపూడి నృత్యప్రదర్శన భక్తులను విశేషంగా ఆకర్షించింది. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం కాలినడకన కొత్తపేట నుంచి వాడపల్లి పాదయాత్ర నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు ఏర్పాట్లు చేశారు. వివిధ సేవల ద్వారా స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ.50,00575 లభించినట్టు ఉపకమిషనరు సూర్యచక్రధరరావు తెలిపారు.

ఆటల పోటీల్లో పాల్గొనే వారికి క్యాజువల్ లీవ్

కలెక్టరేట్(కాకినాడ), మార్చి1(ఆంధ్ర జ్యోతి): ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళలు ఆటల పోటీలలో పాల్గొనేందుకు ఈనెల 5,6 తేదీలలో స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేశామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్‌అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావారు అభ్యర్థనకు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేశామన్నారు.

అక్కూ పీజీ క్యాంపస్ ప్రిన్సిపాల్‌గా ప్రశాంతశ్రీ

సర్పవరంజంక్షన్,మార్చి1(ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం అక్కూ ఎంఎస్‌ఎన్ పీజీ క్యాంపస్ ప్రిన్సిపాల్‌గా ఎస్.ప్రశాంతశ్రీ శనివారం బా ధ్యతలు స్వీకరించారు. ఈమె ఇంతకుముందు ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ఆమె మాట్లాడుతూ పీజీ క్యాంపస్‌లో కొత్తకోర్సుల ప్రారంభం, క్యాంపస్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

వైభవంగా శ్రీపుష్పయాగం

» వివిధ పుష్పాలతో ఉత్సవమూర్తుల అలంకరణ



విశేష అలంకారంలో స్వామివారు, అమ్మవారు

సామర్లకోట, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కుమారరామ భీమేశ్వరస్వామి, బాలా త్రిపుర సుందరి అమ్మవార్ల శ్రీపుష్పయాగోత్సవ పూజలు శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాదికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజలలో భాగంగా కళ్యాణ వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ఆలయ పండితులు వేమూరి సోమేశ్వర శర్మ, చెరుకూరి రాంబాబు, అంజిబాబు, రాజగోపాలశర్మ, వినయ్, వెంకన్న శాస్త్రోక్తంగా పుష్పార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను ఊరేగింపుగా బాలా త్రిపుర సుందరి అమ్మవారి మందిరం వద్దకు తోడ్కొని వచ్చారు. వివిధ పుష్పాలతో అలంకరించిన ఊయల మందిరంలో ఉత్సవమూర్తులను అలంకరించి భక్తుల దర్శనాలకు అనుమతించారు. ఈ సందర్భంగా పలువురు దాతలు సమకూర్చిన 110 రకాల పిండి వంటకాలను ఊయల మండపం వద్ద అలంకరించారు. ప్రముఖులకు దంపత తాంబూలాలు అందజేశారు. 2000మంది భక్తులు శ్రీపుష్పయాగ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తువాళ్లు, రవికలు, పసుపు, కుంకుమ, గాజులు, కొబ్బరి హల్వా, లడ్డూ, అన్నవర సత్యదేవుడి ప్రసాద ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ కంటే జగదీష్‌మోహన్(బాబు), బిక్కిన పరమేశ్వర సాయి సత్యనారాయణ, చుంద్రు శ్రీనువాసుసూర్యభాను, కంచర్ల పద్మావతి జగన్నాదగుప్త, ఆర్వీ సుబ్బరాజు, గం జి బూరిబాబు, తదితర కార్తీక దీపారాధన కమిటీ, భక్తకమిటీ సభ్యులు పాల్గొన్నారు.



తిరుచ్చివాహనంపై విహరిస్తున్న స్వామి,అమ్మవార్లు

సత్యదేవుడికి వేడుకగా తిరుచ్చిసేవ

అన్నవరం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడికి శనివారం తిరుచ్చిసేవ వేడుకగా జరిగింది. ఉదయం 10 గంటలకు స్వామి,అమ్మవార్లను ప్రధానాలయం నుంచి మేళతాళాలతో తూర్పురాజ గోపురం వద్దకు తిరుచ్చివాహనంపై తోడ్కొని వచ్చారు. పండితుల మంత్రోచ్చరణలు, భక్తుల గోవిందనామస్మరణల నడుమ ముమ్మారు తూర్పురాజగోపురం చుట్టూ ప్రదక్షణ గావించారు. హారతులిచ్చి తిరిగి ప్రధానాలయానికి తీసుకెళ్లారు.

రేపు హుండీల ఆదాయం లెక్కింపు

సత్యదేవుడి సన్నిధి లో భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను ఈనెల 3న లెక్కించి వచ్చిన కానుకలను బ్యాంక్‌లో దేవస్థానం ఖాతాకు చేయనున్నట్లు ఆలయ ఈవో వీర్ల సుబ్బారావు వెల్లడించారు. ప్రత్యేకవిదులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా లెక్కింపులో పాల్గొనాలని కోరారు.

క్రీడాకారుల ఉపకారవేతన అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

కాకినాడఅర్బన్, మార్చి1(ఆంధ్రజ్యోతి); వివిధ క్రీడల్లో ప్రతిభకనబరిచిన క్రీడాకారులకు 2025-26కి ఉపకారవేతన అవార్డులు అందజేయడానికి భారత ఆహారసంస్థ జిల్లాలోని క్రీడాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తుందని జిల్లా క్రీడాప్రాధికారసంస్థ అధికారి బి.శ్రీనివాసకుమార్ తెలిపారు. 15 నుంచి 24ఏళ్ల మధ్య ఉన్న గ్రామీణ, పట్టణ క్రీడాకారులు ఫుట్‌బాల్, క్రికెట్, హాకీ విభాగాల్లో పురుషులు, టేబుల్‌టెన్నిస్, బ్యాడ్మింటన్, వెయిట్‌లిఫ్టింగ్, అథ్లెటిక్స్ విభాగాల్లో స్త్రీ, పురుషులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈనెల ఆరో తేదీలోగా ఆన్‌లైన్లో (డబ్ల్యూ, డబ్ల్యూడబ్ల్యూ, ఎఫ్‌సీఐ.జీవోవీ.ఇన్)కి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

చింతలూరు నూకాంబికా జాతర ఉత్సవాలకు శ్రీకారం

» 15రోజులపాటు గ్రామాల్లో అమ్మవారి బుట్టగరగ ఊరేగింపు

ఆలమూరు, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఉభయ గోదావరి జిల్లాలలో జారత ఉత్సవాలలో గుర్తింపు పొందిన ఉత్సవాలలో చింతలూరు నూకాంబికా అమ్మవారి జాతరఒకటి. అమ్మవారి జాతర ఉత్సవాలను శనివారం బుట్టగరగతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈనెల 28న అమ్మవారి జాతర ఉత్సవం, 29న తీర్థమహోత్సవం, 30న ఉగాది ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. నెలరోజుల ముందుగా అమ్మవారి గరగ ఉత్సవాలు ప్రారంభిస్తారు. శనివారం నూకాంబికా అమ్మవారి ఆలయ అర్చకులు ఆసాదులు ప్రత్యేకపూజలుచేసి ప్రత్యేకంగా తయారు చేసిన తాటాకు బుట్ట గరగకు పసుపు బియ్యంతో అమ్మవారి పేరుతో అందంగా అలంకరించి ముందుగా గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు. ఆలయంవద్ద ప్రత్యేకపూజల అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి వుండవల్లి వీర్రాజు చౌదరి అధ్వర్యంలో గ్రామపెద్దలు గన్ని చిన్నబ్బు, వైట్ల శేషబాబు, గన్ని సూరిబాబు, అల్లం రాజు భరణి తదితరుల సమక్షంలో బుట్ట గరగ ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో జరిగిన ఊరేగింపులో మహిళలు పసుపునీళ్లతో స్వాగతం పలికారు. మండలంలో రోజు ఒకఊరు చొప్పున 15రోజులపాటు అమ్మవారిని బుట్టగరగతో ఊరేగింపు నిర్వహించి తదుపరి 15రోజులపాటు కొత్త, పాత పూల ఉత్సవాలు నిర్వహించి అనంతరం ఈనెల 28న ప్రధాన జాతర నిర్వహిస్తామని కార్యనిర్వహణాధికారి వీర్రాజుచౌదరి వివరించారు.



బుట్టగరగతో ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కోటిపల్లి హుండీ ఆదాయం రూ. 11,17,350



హుండీలను లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

కె.గంగవరం, మార్చి1(ఆంధ్రజ్యోతి): పవిత్ర పుణ్యక్షేత్రం కోటిపల్లి శ్రీఛాయా సోమేశ్వరస్వామి ఆలయంలో మహాశివ రాత్రి సందర్భంగా హుండీలకు వచ్చిన ఆదాయాన్ని శనివారం ఆలయ ఆవరణలో లెక్కించారు. వీఐపీ, ప్రత్యేక దర్శనం, భక్తుల విరాళాలు, హుండీల ద్వారా మొత్తం రూ.11,17,350 వచ్చింది. గత సంవత్సరం కంటే రూ.44వేలు అదనంగా వచ్చిందని ఆలయ ఈవో భీమశంకరం తెలిపారు. ఆలయ తనిఖీ అధికారి బాలాజీ రాంప్రసాద్, కూటమి నాయకులు వెంటూరు వీర్రాఘవులుచౌదరి, గొడవర్తి రామకృష్ణ, చీకట్ల సోమేష్, రాము, శ్రీనివాసు పాల్గొన్నారు.

పరీక్షా సమయ(ర)ం

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలు పరీక్షా కేంద్రాల వద్ద దృశ్యాలను ఆంధ్రజ్యోతి కెమెరా క్లిక్ మనిపించిందిలా.



పిఠాపురంలో ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు



అమలాపురంలో పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు





రాజమహేంద్రవరంలో హాల్‌టికెట్ నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు, విద్యార్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు



కాకినాడలో హాల్ టికెట్ నెంబర్లు చూసుకుని పరీక్షకు వెళుతున్న విద్యార్థులు



చిత్రాడలో 14న జనసేన ఆవిర్భావ సభ

- ప్రతి నాయకుడు, కార్యకర్త ఐకమత్యంగా పని చేసి విజయవంతం చేయాలి
- జనసేన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్
- కాకినాడలో సన్నాహక సమావేశం

కలెక్టరేట్ (కాకినాడ), మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో ఈనెల 14న నిర్వహించనున్న జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ పీఏసీ చైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం కాకినాడ కుళాయి చెరువులో ఉన్న గోదావరి కళా క్షేత్రంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో కుడా చైర్మన్ తుమ్మలబాబు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. జనసేన పార్టీ పదేళ్లపాటు ప్రజల్లో ఉంటూ అనేక కష్టనష్టాలను ఎదుర్కొని ఈ రోజు రాష్ట్రంలో ఒక బలమైన పార్టీగా అవతరించిందన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో జనసైనికలు మన పార్టీని కాపాడిన విధానం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కష్టపడి పనిచేసి జెండాను మోసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు.

ద్వారంపూడి అహంకారంతో విర్రవీగారు

అధికారం ఉందనే అహంకారంతో వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అహంకారంతో విర్రవీగారని మంత్రి నాదెండ్ల విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పవన్‌కల్యాణ్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలకు జనసేన కార్యకర్తలు నిరసన చేపట్టగా వారిపై ద్వారంపూడి దాడులు చేయించడమే కాకుండా అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేశారన్నారు. ఇప్పటికీ జనసైనికులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని, అయినా జనసేన శ్రేణులు ధైర్యం కోల్పోకుండా పోరాటం చేస్తున్నారని ఆయన చెప్పారు.

కాకినాడలో కంట్రోల్‌రూమ్

జనసేన ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయడానికి కాకినాడ కుళాయిచెరువు వద్ద ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు మంత్రి నాదెండ్ల తెలిపారు. ఈనెల 8వ తేదీ నుంచి ఇది అందుబాటులోకి వస్తుందన్నారు. కంట్రోల్ రూమ్‌లో సమీక్షలు నిర్వహించుకుని ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లు ఘనంగా చేస్తామ న్నారు. కమిటీల్లో పేర్లు లేకపోయినంత మాత్రాన మీరు పని చే యొద్దని కాదని, ప్రతిఒక్కరూ పనిచేస్తేనే సభ విజయవంతం అవుతుందన్నారు. జనసేన సభ్యత్వాలు 60వేల నుంచి 12.42లక్షల వరకు పెరిగాయని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఐకమత్యంగా పనిచేసి సభను విజయవంతం చేయాలన్నారు.



కాకినాడలో జనసేన ఆవిర్భావ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, నాయకులు

గత ఐదేళ్లు వైసీపీ విధ్వంసం

గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంస కార్యక్రమాలు చేసిందని మంత్రి నాదెండ్ల ధ్వజమెత్తారు. ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయకుండా వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. రోడ్లపై ఉన్న ఒక్క గుంతను కూడా పూడ్చలేదన్నారు. ఇప్పుడు ఆ గుంతలను పూడ్చడానికి రూ.1600కోట్లు కేటాయించినా సరిపోవడం లేదన్నారు. పవన్‌పై అవాకులు చవాకులు పేలుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై కూడా చర్యలు ఉంటాయన్నారు. గత ప్రభుత్వం రైతులకు ధాన్యం బకాయిలు రూ.1600 కోట్లు పెట్టి వెళ్లిపోతే మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని రైతులకు చెల్లించామని మంత్రి నాదెండ్ల తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల వ్యవధిలో అన్నదాత బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం సొమ్ములు జమ చేస్తుందన్నారు. కమిటీలు నిరంతరం పర్యవేక్షించి సభను విజయవంతం చేస్తాయన్నారు. రాష్ట్ర భవిష్యత్తు జనసేనపైన ఉందన్నారు. నిష్కలంకమైన మన నాయకుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆలోచన వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నిర్వహించే తొలి సభ కావడంతో అందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు. ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, శాసనమండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కాకినాడ అర్బన్ డెవల ప్‌మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి, శాసనసభలో ప్రభుత్వ విప్‌లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, అవర శ్రీధర్, జనసేన ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు.



వేడుకలకు కమిటీలు ఏర్పాటు : మంత్రి దుర్గేష్

జనసేన ఆవిర్భావ వేడుకల విజయవంతానికి 500మందితో 14 కమిటీలు రూపొందించామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందులు దుర్గేష్ తెలిపారు.



సమావేశానికి హాజరైన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు



సీతానగరం మండలం కాటవరంలో దగ్ధమవుతున్న పొగాకు బ్యారన్లు

పొగాకు బ్యారన్లు దగ్ధం

సుమారు రూ.50లక్షల ఆస్తి నష్టం

రాజమహేంద్రవరం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరంలో 4 పొగాకు బ్యారన్లు, 3 గడ్డి పాకలు అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. శనివారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో చిట్టూరి వరప్రసాద్, పోలిన ప్రకాశం, చిట్టూరి వీర్రాజుకు చెందిన పొగాకు బ్యారన్లలో వర్జీనియా పొగాకు క్యూరింగ్ జరుగుతున్న సమయంలో ప్రమాదవశాత్తూ బ్యారన్‌లోని గొట్టాలపై ఆకులు పడి అగ్ని ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఇక్కడ ఉన్నవన్నీ సులభంగా మండే స్వభావం కలిగిన పొగాకు, ములకల కర్రలు, సర్వే బాజులు, రెల్లుగడ్డి, కర్రలు కావడంతో మంటలు వేగంగా ఎగిసిపడుతూ విస్తరించాయి. స్థానికులు ఇళ్లలోని మోటార్లు ఆన్ చేసి నీళ్లతో మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. కోరుకొండ, ఆర్యాపురం, కొవ్వూరు నుంచి సుమారు 10 మంది అగ్నిమాపక సిబ్బంది 3 ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని సుమారు 2 గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే పొగాకు బేళ్లతో సహా అన్నీ బూడిదయ్యాయి. ఆస్తినష్టం సుమారు రూ.50లక్షల వరకూ ఉండొచ్చని చెబుతున్నారు. ఆస్తి నష్టంపై అంచనా వేయాల్సి ఉందని, ప్రమాద కారణాలపై కూడా ఆరా తీస్తున్నామని ఫైర్ అధికారులు తెలిపారు. కాగా బ్యారన్ల వద్ద ఎలాంటి అగ్నిమాపక పరికరాలు, ఏర్పాట్లు లేకపోవడంతో వేగంగా మంటలు విస్తరించి నష్టం అధికంగా ఉన్నట్టు తెలుస్తోంది.

నకిలీ మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

46 మద్యం బాటిళ్ల స్వాధీనం

కాకినాడ క్రైం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఖాళీ మద్యం బాటిళ్లలో స్థానిక మద్యాన్ని నింపుతూ విదేశీ మద్యంగా విక్రయాలు సాగిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన కాకినాడ పోలీసులు వారి నుంచి శనివారం 46 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి త్రీటౌన్ లా అండ్ ఆర్డర్ సీఐ కెవిఎస్.సత్యనారాయణ వివరాలు వెల్లడించారు. స్థానిక సాంబమూర్తి నగర్‌కు చెందిన సయ్యద్ సలీం బాషా, బ్యాంకుపేటకు చెందిన శీలం రామకృష్ణ కలిసి డబ్బులు సులువుగా సంపాదించాలనే దురుద్దేశ్యంతో గత 3 నెలల నుంచి హైదరాబాద్ నుంచి ఖాళీ విదేశీ మద్యం బాటిళ్లను సేకరించి కాకినాడలో దొరికే ఇండియన్ మేడ్ విస్కీ లిక్కర్ బాటిళ్లను కొని ఒక పరికరంతో ఖాళీ సీసాలోకి మద్యాన్ని నింపి విదేశీ బాటిళ్లంటూ ఎక్కువ నగదుకు విక్రయించేవారు. ఈ నేపథ్యంలో తమకు వచ్చిన సమాచారం మేరకు నిఘాను పటిష్టం చేయగా నిందితులను స్థానిక బ్యాంక్‌పేటలో అరెస్ట్ చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించామని చెప్పారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ సత్యనారాయణ

డిపాజిట్‌దారులు వదంతులు నమ్మవద్దు

జయలక్ష్మి సొసైటీ చైర్మన్ గంగిరెడ్డి త్రినాధరావు, డైరెక్టర్లు

సర్పవరం జంక్షన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): జయలక్ష్మి సొసైటీ డిపాజిట్‌దారులకు న్యాయం చేసేందుకు చట్టబద్ధంగా పని చేస్తున్నామని, సొసైటీ నిర్వహణపై కొంతమంది లేనిపోని వదంతులు సృష్టించి గందరగోళానికి గురిచేస్తున్నారని వాటిని నమ్మవద్దని ఆ సొసైటీ చైర్మన్ గంగిరెడ్డి త్రినాధరావు, డైరెక్టర్లు కోరారు. శనివారం సర్పవరం జంక్షన్‌లో జయలక్ష్మి సొసైటీ సెంట్రల్ కార్యాలయంలో పాలకవర్గం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రినాధరావు మాట్లాడుతూ కోట్లాది డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసిన పూర్వపు సొసెటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లపై సీఐడీ అరెస్ట్ చేశారని, వారు నుంచి కోట్లాది విలువ చేసే స్థిరాస్తులను సీఐడీ స్వాధీనం చేసుకుని కోర్టులో చట్టబద్ధంగా ఈ ఆస్తుల స్వాధీనం, విక్రయం కోసం కృషి చేస్తున్నామన్నారు. కోట్లాది రూపాయలతో ఉడాయించడమే కాకుండా ఎటువంటి ఆధారాలు లేని జీరో స్థాయిలో అధికారికంగా పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి నేడు సుమారు రూ.550 కోట్లకు పైగా విలువచేసే స్థిరాస్తులపై చట్టబద్ధంగా అధికారం చేజిక్కించుకునేస్థాయిదాకా తీసుకువచ్చామన్నారు. ప్రస్తుతం కేసు కోర్టులో వాదపోవాదనలో ఉన్నాయన్నారు. కొంతమంది షేర్‌హోల్డర్స్ డిపాజిట్ దారులను ఆందోళనకు గురి చేసేలా పాలకవర్గంపై లేని పోని నిరాధార ఆరోపణలు, ప్రకటనలు చేస్తున్నారని, అంతా పారదర్శకంగా నడుస్తోందన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సొసైటీలో 9 మంది డైరెక్టర్లు ఉండగా వారంతా బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ పీవీ రమణమూర్తి, డైరెక్టర్లు జోస్యుల స్వామిప్రసాద్, ఏవీఎస్ రవికుమార్, కె.గౌరీ శంకర్, అల్లంరాజు గవర్రాజుకుమార్, కాట్రగడ్డ సురేష్, చింతా సుబ్బారావు, అముజూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెట్రోల్ పోసి నిప్పంటిస్తా

పి.రాయవరంలో పెట్రోల్ బాటిల్‌తో వ్యక్తి హల్‌చల్

పిఠాపురం రూరల్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): తాను పనిచేసిన కాలానికి తక్షణం జీతాలు చెల్లించకుంటే పెట్రోల్ పోసి నిప్పంటిస్తానని బెదిరించడమే గాక ఉద్యోగులను సచివాలయంలో ఉంచి బయట పెట్రోల్‌బాటిల్ పట్టుకుని హల్‌చల్ చేశాడు ఒక వ్యక్తి. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం పి.రాయవరం సచివాలయంలో శనివారం జరిగిన ఈ సంఘటనపై పంచాయతీ కార్యదర్శి ప్రియాంక మయూరి, ఇతర ఉద్యోగులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాయవరం గ్రామపంచాయతీలో కాటూరి లోవ సత్తిబాబు గతంలో క్లాప్‌మిత్రగా పనిచేశాడు. తాను చేసిన కాలానికి జీతం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి ప్రియాంకను డిమాండ్ చేశాడు. తాను ఇటీవలే వచ్చానని, ఇంకా చార్జి తీసుకోలేదని తెలపగా దీంతో ఆగ్రహించిన సత్తిబాబు అక్కడే ఉన్న కాంట్రాక్టు ఉద్యోగి రాజబాబుపై పెట్రోల్ పోసి నిప్పు అంటిస్తానని బెదిరించాడు. పెట్రోల్‌బాటిల్‌తో వచ్చిన అతడిని చూసి ఉద్యోగులందరూ భయభ్రాంతులకు గురయ్యారు. కార్యాలయం తలుపులు వేసి పెట్రోల్ బాటిల్‌తో అక్కడే కూర్చోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చినా అతడు వెనక్కి తగ్గలేదు. ఈ సంఘటనపై పంచాయతీ కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శనివారం రాత్రి కేసు నమోదు చేశారు.



పెట్రోల్ బాటిల్‌తో హల్‌చల్ చేస్తున్న సత్తిబాబు

ఏఎస్ఆర్ టోర్నీ విజేత ఐటీ చెన్నై

- గొల్లవిల్లిలో ముగిసిన వాలీబాల్ పోటీలు
- మహిళా విజేత ఆంధ్రా జట్టు



ఆంధ్రా, తెలంగాణ మహిళల జట్ల మధ్య పోరు




విజేతకు కప్ బహూకరిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు, టోర్నీ అధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ

ఉప్పలగుప్తం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా గొల్లవిల్లిలో జరుగుతున్న అరిగెల శ్రీరంగయ్య జాతీయ వాలీబాల్ పోటీల్లో ఐటీ చెన్నై విజేతగా నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాలను జీఎస్టీ(ముంబై), ఐబీ(చెన్నై) గెలుచుకున్నాయి. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టోర్నీ అధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ బహుమతి ప్రదానం చేశారు. నాల్గవ రోజు శనివారం పోటీలు రసవత్తరంగా సాగాయి. పోటీలు తిలకించేందుకు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. అతిథులను టోర్నమెంట్ అధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, సతీమణి నాగరత్నకుమారి, ముఖ్య సలహాదారు అరిగెల నానాజీ ఘనంగా సత్కరించారు. హాజరైనవారిలో టోర్నీ గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, జడ్పీ మాజీ చైర్మన్లు జ్యోతుల నవీన్, నామన రాంబాబు, డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్ కంకటాల రామం, పలువురు కూటమి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు. మొదటి మ్యాచ్ ఆంధ్రా, తెలంగాణా మహిళా జట్ల మధ్య జరిగింది. ఆంధ్రా జట్టు విజేతగా నిలిచింది.

వాలీబాల్‌ను ఆదరిస్తున్న తీరు అద్భుతం

తెలంగాణ మహిళా జట్టు కోచ్ రమాదేవి



గొల్లవిల్లిలో వాలీబాల్ క్రీడలను ఆదరిస్తున్న తీరు అద్భుతమని తెలంగాణ మహిళల జట్టు కోచ్, గోల్డ్ మెడలిస్ట్ జి.రమాదేవి వ్యాఖ్యానించారు. మారుమూల పల్లెలో 4 దశాబ్దాలుగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం సాహసోపేతమన్నారు. శనివారం తెలంగాణ క్రీడాకారిణులు స్థానిక అరిగెల వెంకటనరసింహారావు కొబ్బరితోట, వరి పొలాల్లో ఆనందంగా కాలక్షేపం చేశారు. కోచ్ రమాదేవి ఆంధ్రజ్యోతికి గొల్లవిల్లి అరిగెల శ్రీరంగయ్య నేషనల్ వాలీబాల్ టోర్నమెంటుపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. వీఎఫ్ఐ నియమనిబంధనలకు అనుగుణంగా టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, టోర్నీ కార్యవర్గాన్ని అభినందించారు. జాతీయ పోటీలు నిర్వహిస్తున్న గొల్లవిల్లి వాలీబాల్ కోర్టు అంతర్జాతీయ వేదిక కావాలని ఆకాంక్షించారు. ఆహారం, వసతుల కల్పనలో నిర్వాహకులు చూపిస్తున్న ఆదరణ దేశం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు మరిచిపోలేరన్నారు. గొల్లవిల్లి టోర్నమెంట్‌లో పాల్గొనే అవకాశం కల్పించిన టోర్నీ గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి గొలకోటి ఫణీంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

గోల్డ్ హంట్ పేరిట యూట్యూబర్ హంగామా

స్టేడియంలో అనధికారికంగా గుంతలు తవ్విన యువకులు

కేసు నమోదు చేసిన పోలీసులు

అమలాపురం రూరల్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జీఎంసీ బాలయోగి స్టేడియంలో గోల్డ్ హంట్ పేరుతో ఓ యూట్యూబర్ చేసిన హంగామాపై శనివారం అమలాపురం తాలూకా పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వై.శేఖర్‌బాబు తెలిపారు. బాలయోగి స్టేడియంలో శుక్రవారం మధ్యాహ్నం మందపాటి ఆదిత్య అనే వ్యక్తి తన ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్ కోసం గోల్డ్ హంట్ టాస్క్‌తో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బాలయోగి స్టేడియంలో బంగారం దాచి పెట్టానని, ఆ బంగారాన్ని కనుగొన్నవారికి మొదటి బహుమతిగా బంగారు ఆభరణం, రెండో బహుమతిగా వెండి, మూడో బహుమతిగా ఇయర్ బడ్స్ అందించనున్నట్టు ప్రకటించారు. దాంతో పరిసర ప్రాంతాలకు చెందిన యువకులు అనధికారికంగా స్టేడియంలోకి ప్రవేశించి గోల్డ్ హంట్‌లో భాగంగా ఎక్కడపడితే అక్కడ గుంతలు తవ్వేశారు. ఈ వ్యవహారంపై స్టేడియం అధికారులు ఫిర్యాదు మేరకు మందపాటి ఆదిత్యపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

జీజీహెచ్‌లో మరో జీబీఎస్ కేసు

జీజీహెచ్ (కాకినాడ), మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జీజీహెచ్‌లో మరో గులియన్- బారే సిండ్రోమ్ (జీబీఎస్) కేసు నమోదైనట్టు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎస్ లావణ్యకుమారి తెలిపారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరానికి చెందిన 52 ఏళ్ల పురుషుడు జీబీఎస్ లక్షణాలతో చేరినట్టు వెల్లడించారు. శనివారం నమోదైన కేసుతో కలిపి మొత్తం ముగ్గురు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నట్టు పేర్కొన్నారు. వారిలో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఒకరి పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్టు తెలిపారు. జీజీహెచ్‌లో జీబీఎస్ కేసులకు సంబంధించి వైద్య చికిత్స, మందులు, వ్యాక్సిన్, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయన్నారు.

అన్నక్యాంటీన్ తనిఖీ

ముమ్మిడివరం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం బళ్లగేటు సెంటర్‌లోని అన్నక్యాంటీనును ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. శానిటేషన్ నిర్వహణ, తాగునీటి సరఫరా, ఆహార పదార్థాల క్వాలిటీ విషయాలను ఆయన నిశితంగా పరిశీలించారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

మలికిపురం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): మలికిపురం సెంటర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం మలికిపురం మండల ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం ఎస్‌ఐ టీవీ సురేష్‌కు శనివారం రూ.లక్ష అందజేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ కోనసీమ జిల్లా అపస్మా అధ్యక్షుడు ఎస్వీ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సైకిల్ ర్యాలీలు



మలికిపురం: ర్యాలీ చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

మలికిపురం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల1 నుంచి 8వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఐసీడీఎస్ సీడీపీవో వైకేడీ రమాదేవి అన్నారు. శనివారం గుడిమెళ్లంక, మోరి తదితర గ్రామాల్లో కిశోర బాలికలతో సైకిల్ ర్యాలీ, అంగన్‌వాడీ కార్యకర్తలతో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు చంద్రకళ, హైమావతి, సరోజిని, మున్నీసా, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎ.పద్మావతి, కె.జ్యోతి, కె.రత్నకుమారి, శేషవేణి, నాగమణి, సుజాత, జోత్స్న, స్వాతి పాల్గొన్నారు.

రాజోలు, (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా రాజోలు ఐసీడీఎస్ సీడీపీవో వైకేడీ రమాదేవి ఆధ్వర్యంలో రాజోలు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తొలుత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని పచ్చజెండా ఊపి సైకిల్ ర్యాలీని శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో కిశోర బాలికలతో మొక్కలు నాటించి బాలికల జననాన్ని స్వాగతిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొగలికుదురు హైస్కూలులో సైకిల్ ర్యాలీ, మామిడికుదురు స్కూలులో ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పాటు సమానంగా రాణించాలని సూపర్‌వైజర్లు బి.అన్నపూర్ణ, ఎన్.సుబ్బలక్ష్మి, పి.విజయలత కోరారు.

పి.గన్నవరం, (ఆంధ్రజ్యోతి): పి.గన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈనెల8 వరకు జరిగే ఈవేడుకల్లో కిషోర బాలికలతో మొక్కలు నాటించడం, ఆడపిల్లలకు జన్మనిచ్చిన నివాసాలను సందర్శించడం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. ఈక్రమంలోనే పి.గన్నవరం హైస్కూల్లో కిషోర బాలికలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం డీఎస్‌వీ ప్రసాద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పద్మావతి, వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర్వేది, (ఆంధ్రజ్యోతి): మోరి జడ్పీ హైస్కూలులో కిశోర బాలికలతో సైకిల్ ర్యాలీ, అంగన్‌వాడీ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా పలుచోట్ల అంగన్‌వాడీ ఆధ్వర్యంలో మార్చి 1 నుంచి 8వరకు వివిధ కార్యక్రమాలు మండల వ్యాప్తంగా ఐసీడీఎస్ సీడీపీవో వైకేడీ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని సూపర్‌వైజర్లు ఎస్కేమున్నీసా, విజయభారతి, కె.చంద్రకళ తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్థాగతంగా బీజేపీని మరింత బలోపేతం చేయాలి

● బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్‌జీ



జిల్లా పదాధికారులతో రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ

అమలాపురం టౌన్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి క్షేత్రస్థాయిలో ప్రతీ ఒక్కరికీ తెలిసేలా ప్రచారం నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్‌జీ పేర్కొన్నారు. అమలాపురం సత్యనారాయణ విలాస్‌లో బీజేపీ జిల్లా పదాధికారులు, నూతనంగా ఎన్నికైన మండలశాఖల అధ్యక్షుల సమావేశం జిల్లా శాఖ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మధుకర్‌జీ మాట్లాడుతూ మిగిలిన మండలస్థాయి కమిటీలను పూర్తి చేయాలని సంస్థాగల సిద్ధాంతాల గురించి వివరించారు. అన్ని బూత్ కమిటీల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీవేమా, జిల్లా ఇన్‌చార్జి పొట్లూరి రామ్మోహనరావు, జాతీయ కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్‌కుమార్, పాలూరి సత్యానందం, జిల్లా పూర్వపు అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, తమనంపూడి రామకృష్ణారెడ్డి, గనిశెట్టి అరవింద్, ఆకుల వీరబాబు, యిళ్ల సత్యనారాయణ, మోకా వెంకటసుబ్బారావు, చెరుకూరి గోపాలకృష్ణ, యనమదల రాజ్యలక్ష్మి, ఆకుమర్తి బేబిరాణి, చిలకమర్రి కస్తూరి, మోకా ఆదిలక్ష్మిపాల్గొన్నారు.

సులభ కాంప్లెక్సు నిర్మాణానికి వ్యతిరేకంగా ధర్నా



ధర్నా చేస్తున్న విద్యార్థులు

మలికిపురం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): మలికిపురం ఏఎస్‌డీటీ సంస్థల రోడ్డు బయట మలికిపురం పంచాయతీ ఆధ్వర్యంలో సులభ కాంప్లెక్సు నిర్మాణాన్ని పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టారు. దీనిని నిరసిస్తూ ఏఎఫ్‌డీటీ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు పంచాయతీ వద్ద ధర్నా నిర్వహించారు. మలికిపురంలో సులభ్ కాంప్లెక్సు కోసం ఎప్పటి నుంచో ప్రయత్నిస్తున్నారని, ప్రజా అవసరాల కోసం నిర్మించే దానికి విద్యార్థులను రోడ్డెక్కించడం సరికాదని కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్‌మహనీ, అధ్యాపకులకు ఎస్‌ఐ బి.సురేష్ సూచించారు. సంఘటనా స్థలం నుంచి విద్యార్థులను, అధ్యాపకులను పోలీసులు పంపివేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే అవసరమైతే కేసు నమోదుచేస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శికి ప్రిన్సిపాల్ ఆనంద్‌మహనీ వినతిపత్రం సమర్పించారు. అధ్యాపకులు ఎన్.ప్రభాకరరావు, పీడీకే ప్రసాద్, సీహెచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

కుమారస్వామిని హత్యచేసిన వారిని వెంటనే శిక్షించాలి

కుటుంబ సభ్యుల నినాదాలు



రాజోలు ఎన్‌హెచ్216పై ఆందోళన చేస్తున్న కుమారస్వామి కుటుంబ సభ్యులు

రాజోలు, మార్చి 1(ఆంధ్రజ్యోతి): తాటిపాకలో ఆర్‌డబ్ల్యుఎస్ వాటరు ప్రాజెక్టు చెరువులో అదే గ్రామానికి చెందిన గుమ్మడి కుమారస్వామి ఈఏడాది జనవరి 28న శవమై తేలాడు. కుమారస్వామిని కొట్టి హత్య చేశారని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తంచేస్తూ రాజోలు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి వద్ద అదేరోజున ఆందోళన చేశారు. న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో కుమారస్వామి కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు. నెల రోజులు దాటినా పోలీసులు కుమారస్వామి కుటుంబ సభ్యులకు న్యాయం చేయకపోవడంతో రాజోలు పోలీసుస్టేషన్ ఆవరణలో, జాతీయ రహదారి 216పై శనివారం ఆందోళన చేశారు. కుమారస్వామిని హత్య చేసిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని, కుటుంబానికి న్యాయం జరగాలని నినాదాలు చేశారు. రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్, ఎస్‌ఐ బి.రాజేష్‌కుమార్‌లు కుమారస్వామి కుటుంబ సభ్యులు, పెద్దలతో చర్చించారు. కుమారస్వామి కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

నూతన మార్గదర్శకాలు పాటించాలి

అల్లవరం మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఈనెల నుంచి పింఛన్ల పంపిణీలో ప్రభుత్వ తాజా మార్గదర్శకాలు విధిగా పాటించాలని ఎంపీడీవో బీఎస్ఎస్ కృష్ణమోహన్ అన్నారు. కోడూరుపాడు సచివాలయ పరిధిలో పింఛన్ల పంపిణీ తీరును పరిశీలించారు. అనంతరం ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. పింఛనుదారులకు వారి ఇళ్ల వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని, 300 మీటర్లు దాటితే కారణాన్ని యాప్‌లో చూపాలన్నారు. అల్లవరం సచివాలయంలో వర్క్ ఫ్రం హోం సర్వేపై సిబ్బందికి అవగాహన కల్పించారు. 18నుంచి 50ఏళ్ల మధ్య పౌరుల వివరాలు లాగిన్‌లో కనిపిస్తాయని, వారి వివరాలు, ఉద్యోగ విషయాలు సేకరించాలన్నారు.

భూములు నదీగర్భంలో కలిసిపోతున్నాయి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



పాశర్లపూడి బ్రిడ్జి వద్ద మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

మామిడికుదురు, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఎంతో విలువైన భూములు నదీగర్భంలో కలిసిపోతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన పాశర్లపూడిలో కోతకు గురవుతున్న వైనతేయ నదీ తీరాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాయకులు వస్తున్నారు పోతున్నారు తప్ప నదీ గర్భంలో కలిసిపోతున్న భూముల కోసం రక్షణ చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. నదీ తీరంలో ఉన్న భూములన్నీ చిన్న, సన్నకారు రైతులవని, ఇవి నదీగర్భంలో కలిసిపోవడం వల్ల పేద రైతులు ఉపాధి కోల్పోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. నదీ తీరం వెంబడి రివిట్‌మెంట్‌లు ఏర్పాటు చేయాలని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉత్తరం రాస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

హస్తకళా నైపుణ్యంపై శిక్షణ



మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో హస్తకళా నైపుణ్యంపై శిక్షణ

అమలాపురం టౌన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కొబ్బరి అభివృద్ధి బోర్డు సహకారంతో డీఆర్డీఏ, సెర్ప్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో కొబ్బరి పెంకలతో హస్తకళా తయారీ నైపుణ్యంపై శిక్షణ కార్యక్రమం అమలాపురం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం ప్రారంభించారు. ఈనెల6 వరకు హస్తకలా నైపుణ్యంపై శిక్షణ ఇస్తామని డీఆర్డీఏ పీడీ డాక్టర్ వి.శివశంకర ప్రసాద్ తెలిపారు. కొబ్బరి చిప్పలతో ఆకర్షణీయమైన హస్తకళాకృతులను రూపొందించడంలో స్వయం సహాయకసంఘ మహిళలు 15 మందికి బీహార్ నుంచి వచ్చిన ప్రముఖ హస్తకళా శిక్షకుడు నికుంజ్ బీహారీ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. కార్యక్రమంలో అడిషనల్ పీడీ ఎం.నాగేశ్వరరావు, కొబ్బరి అభివృద్ధి బోర్డు పీల్డు ఆఫీసర్ కిరణ్‌కుమార్, ఆదర్శ రైతులు అడ్డాల గోపాలకృష్ణ, ముత్యాల జమీల్, ఉప్పుగంటి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. విదేశాల్లో కొబ్బరి ఆధారిత హస్తకళా వస్తువులకు మంచి గిరాకీ ఉండడంతో శిక్షణ అనంతరం స్వయం ఉపాధి యూనిట్లను ప్రారంభించేలా మహిళలను ప్రోత్సహిస్తామన్నారు.

జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల 150వ వార్షికోత్సవం



ఎమ్మెల్సీ సూర్యనారాయణరావుతో 1974 సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు

అమలాపురం టౌన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): అమలాపురం జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసి 150ఏళ్లు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు తెలిపారు. 1875లో జడ్పీ హైస్కూలు ప్రారంభమైందని, 150వ వార్షికోత్సవాన్ని జూన్ నెలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అమలాపురం శెట్టిబలిజ గ్రంథాలయంలో శనివారం పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. 1974లో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల బృందంతో సమావేశం నిర్వహించిన అనంతరం సూర్యనారాయణరావు మాట్లాడుతూ వార్షికోత్సవానికి మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును ముఖ్య అతిథిగా పిలిచేందుకు తీర్మానించారు. త్వరలోనే ఆహ్వాన కమిటీలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. పూర్వ విద్యార్థులు ఎమ్మెల్సీ సూర్యనారాయణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మట్టపర్తి నాగేంద్ర, పూర్వ విద్యార్థులు శిష్లా రామగోపాలం, మంగిపూడి సత్యప్రసాద్, వి.రమణ, పెదమల్లు రామారావు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

కులాల మధ్య చిచ్చుపెట్టేలా పోస్టింగులు

డీఎస్పీ ప్రసాద్‌కు వినతిపత్రం



డీఎస్పీ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత సామాజికవర్గ నాయకులు

అమలాపురం టౌన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కువైట్‌లో ఉంటున్న జిల్లాకు చెందిన కొందరు యువకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌తో పాటు రాజ్యాంగాన్ని, మాల కులాన్ని దూషిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టింగులు పెడుతున్నారని శనివారం అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్‌కు దళిత సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టేలా టిక్‌టాక్ సోషల్ మీడియాల్లో పోస్టింగులు పెడుతున్నారని ఆరోపించారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ నాయకులు, జల్లి శ్రీనివాసరావు, గిడ్ల వెంకటేశ్వరరావు, జక్కల అరుణ్‌కుమార్, నక్కా సంపత్‌కుమార్, చీకురుమెల్లి కిరణ్‌కుమార్, శెట్టిబత్తుల తులసీరావు, గెల్లా రాజేంద్ర, గిడ్ల శ్యామ్, మెండి డేవిడ్‌అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

కొండబాబుకు పరామర్శ

అంతర్వేది, మార్చి1(ఆంధ్రజ్యోతి): అంతర్వేది దేవస్థానం నాయీబ్రాహ్మణుల రాష్ట్ర సభ్యుడు శంకరగుప్తం కొండబాబును గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ శనివారం పరామర్శించారు. ఇటీవల కొండబాబు తండ్రి శంకరగుప్తం రంగనాయకులు(75) మృతిచెందారు. బూత్ కమిటీల కోఆర్డినేటర్ చాగంటి స్వామి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి తాడి సత్యనారాయణ, శంకరగుప్తం నాని, అంతర్వేదిపాలెం పుల్లయ్య, పమ్మి దుర్గాప్రసాద్ పరామర్శించారు.

పారిశుధ్యంపై స్పందించాలి

ఎమ్మెల్యే గొల్లపల్లి

యానాం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): యానాం నియోజకవర్గ పరిధిలో సేకరిస్తున్న చెత్తను తరలించక పోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. యానాంలో కుప్పలుగా చెత్తను తొలగించి, అన్ని ప్రాంతాలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని పారిశుధ్య సంస్థకు, సిబ్బందికి, అధికారులకు సూచించానన్నారు. ప్రస్తుతం అనధికారికంగా చెత్తను ఆయా గ్రామాల సమీపంలో వేస్తున్నారని, అది కూడా స్థానిక ఎమ్మెల్యే వేయమని చెప్పారని ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. అలాంటిది నేను ఎక్కడ చెప్పలేదని, చెత్తను మీ గ్రామాల సమీపంలో ఎక్కడ వేసినా అడ్డుకోవాలని ఆయా గ్రామాల ప్రజలకు తెలియజేశారు. అధికారులు స్పందించి యానాం పరిసర ప్రాంతాల్లో ఎక్కడా కూడా చెత్త లేకుండా చేయాలని అధికారులకు సూచించారు. యానాం పరిపాలనాధికారి, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ స్పందించి హెచ్ఆర్ సంస్థకు ప్రజలకు ఏవిధంగా ఇబ్బందులు లేని ప్రాంతాల్లో స్థలం కేటాయించాలని కోరారు.

రూ.25లక్షల విలువైన మద్యం ధ్వంసం

ముమ్మిడివరం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన మండలాల పరిధిలో మూడేళ్ల నుంచి 322 కేసులకు సంబంధించి పట్టుబడిన డ్యూటీపెయిడ్, నాన్‌డ్యూటీపెయిడ్ మద్యం సీసాలు రూ.25లక్షల విలువైన 3,607 లీటర్ల మద్యం సీసాలను, 775లీటర్ల నాటుసారాను ముమ్మిడివరం విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో శనివారం ధ్వంసం చేసినట్టు అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఏఈఎస్ జి.అమర్‌బాబు, ముమ్మిడివరం సీఐ ఎం.మోహన్‌కుమార్, ఎక్సైజ్ సీఐ క్రాంతికుమార్, ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోలవరం ఎస్ఐలు డి.జ్వాలాసాగర్, ఆర్.మల్లికార్జునరెడ్డి, అవినాష్ పాల్గొన్నారు.

బీవీసీలో బీపీఎల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

అమలాపురంరూరల్, మార్చి1(ఆంధ్రజ్యోతి): భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో బీపీఎల్ క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభించారు. బీవీసీ కళాశాలల చైర్మన్ బోనం కృష్ణసతీష్, పూణేకు చెందిన లలిత్‌కోస్లా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జేవీజే రామారావు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ వేడుకల్లో కృష్ణసతీష్ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఏటా బీపీఎల్ క్రికెట్ పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ రామారావు తెలిపారు. టోర్నమెంటులో ఎనిమిది టీమ్‌లు పాల్గొంటాయని, ప్రస్తుతం లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు కరాటం రవిసుధీర్, మురళీకృష్ణ తెలిపారు. పోటీలను బ్యాటింగ్‌చేసి చైర్మన్ సతీష్ ప్రారంభించారు. కళాశాల పరిపాలనాధికారి జక్కం వెంకటకృష్ణారావు, వైస్‌ప్రిన్సిపాల్ మదన్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రత్యేక భద్రత

అమలాపురం రూలర్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): మహిళలకు ప్రత్యేక భద్రత కల్పిస్తామని అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం అమలాపురం తాలూకా పోలీసుస్టేషన్‌లో మహిళల భద్రత, మహిళల సాధికారత అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న దాడులను వాటిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆయన ప్రత్యేకంగా వివరించారు. సదస్సులో తాలూకా సీఐ డి.ప్రశాతంత్‌కుమార్, తాలూకా ఎస్ఐ వై.శేఖర్‌బాబు, ఉప్పలగుప్తం ఎస్ఐ సీహెచ్ రాజేష్ పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

అమలాపురం టౌన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు నేషనల్ ఫైలేరియా కంట్రోల్ ప్రోగ్రాం సీనియర్ ఎంటమాలజిస్టు నక్కా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఫైలేరియా వ్యాధిగ్రస్తులు, అనుమానితుల కోసం ప్రతీ మంగళవారం రాత్రి 6నుంచి 10గంటల వరకు క్లినిక్ నిర్వహిస్తున్నామన్నారు. అమలాపురం ఏవీఆర్ నగర్‌లోని ఎన్ఎఫ్‌సీపీ యూనిట్ రికార్డులను ఆయన పరిశీలించారు. తొలుత ముస్లింవీధిలో జరుగుతున్న యాంటీ లార్వా ఆపరేషన్‌ను పరిశీలించారు. డ్రైనేజీలో నీరు నిల్వ ఉండిపోవడం, చెత్త వేయడం ద్వారా దోమల సంఖ్య విపరీతంగా పెరుగుతుందన్నారు. ఫైలేరియా, మలేరియా, డెంగ్యూ వంటి పలు వ్యాధులకు దోమలే కారణం అవుతున్నందున ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. హెల్త్ ఇన్‌స్పెక్టర్ సాపే సత్యనారాయణ, గనిశెట్టి రమణలాల్, తుట్టెపు సూర్యప్రకాశరావుపాల్గొన్నారు.

బాబ్జి ఆశయ సాధనకు కృషి చేయాలి

అమలాపురం రూరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): పోరాట యోధుడు పచ్చిమాల బాబ్జి ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పెనుమాల సుధీర్ పేర్కొన్నారు. వన్నెచింతలపూడి అంబేడ్కర్ నగర్‌లో శనివారం బౌద్ధ సంప్రదాయం ప్రకారం బాబ్జికి పుణ్యానుమోద పథగామి కార్యక్రమం నిర్వహించారు. ఉపాసక శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బాబ్జి చేపట్టిన ఉద్యమాలు, పోరాటల గురించి వివరిస్తూ రూపొందించిన పుస్తకాలు, కరపత్రాలను ఆవిష్కరించారు. బాబ్జి చిత్రపటానికి పలువురు పూలమాలలువేసి నివాళులర్పించారు. మాజీ ఐఆర్ఎస్ అధికారి పీఎస్ఎన్ మూర్తి, జంగా బాబూరావు, పరమట శ్యామ్‌కుమార్, పరమటబీమామహేష్, కారెం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

యానాం వెంకన్న కల్యాణోత్సవాలు ప్రారంభం



యానాం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): యానాం శ్రీభూసమేత వేంకటేశ్వరస్వామి (యానాం వెంకన్న)కల్యాణమహోత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఉదయం 8.03 గంట లకు సంకల్పం, విశ్వేక్సేన పూజ, పుణ్యావచనం, స్వామివారి పందిరాట మహోత్సం నిర్వహించారు. దీంతో స్వామివార్ని పెండ్లి కుమారుడిగా అలంకరించారు. అనంతరం విశేషపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో జ్యోతి వెంకటేశ్వరరావు, ఆలయఅర్చకులు, ఉత్సవాదారులు పాల్గొన్నారు. సాయంత్రం ఆలయ అర్చకులు, ఉత్సవాదారులు స్వామివారి సర్వవాహనసేవ నిర్వహించారు. బెజవాడ బాపన్న నాయుడు మనుమలు ఉత్సవాదారులుగా ఉన్న సర్వవాహన సేవ నిర్వహించారు.

'ఉద్యోగులను నిరాశపరిచిన బడ్జెట్'

ఐ.పోలవరం, మార్చి1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రబడ్జెట్ ఉద్యోగులను నిరాశపర్చిందని ఏటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మునేశ్వరరావు, యూవీ వెంకట్రావు అన్నారు. వేతన సవరణకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం నిరాశమిగిల్చిందన్నారు. ఎన్నికల హామీలను ప్రభుత్వం విస్మరించిందన్నారు. కరువు భత్యం బకాయిలు చెల్లించక పోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. 30శాతం మధ్యంతర భృతిని చెల్లించాలన్నారు. స్పందించకపోతే ఉద్యమ కార్యాచరణ చేపడతామన్నారు.

రెడ్డి సుబ్రహ్మణ్యానికి అవకాశం కల్పించాలి

ఐ.పోలవరం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా శాసన మండలి మాజీ వైస్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యానికి అవకాశం కల్పించాలని టీడీపీ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొద్దోకు నారాయణరావు(బాలు) ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. మురమళ్ల టీడీపీ కార్యాలయంలో ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడారు. ఎమ్మెల్సీగా సుబ్రహ్మణ్యానికి అవకాశమిస్తే జిల్లాలో టీడీపీ మరింత బలోపేతం కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

అమరవీరులకు నివాళి

ఐ.పోలవరం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన మాదిగ అమర వీరులకు ఎమ్మార్పీఎస్ నివాళులర్పించింది. శనివారం కొమరగిరి, జాంబవానిపేట కొత్తకాలనీలో ఉన్న జగ్జీవన్‌రామ్ శిలా విగ్రహాల వద్ద మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వీధి చిరంజీవి, సవరపు శ్రీనివాస్, వీధి సత్తిపండు, సవరపు కొండ, వీధి వీరాస్వామి, ఉందుర్తి ప్రకాష్, సవరపు రాజేష్ పాల్గొన్నారు.

మహిళలకు పలు చట్టాలు

ముమ్మిడివరం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మహిళలకు కల్పించిన చట్టాలపై అవగాహన చేసుకోవాలని ముమ్మిడివరం సీఐ ఎం.మోహన్‌కుమార్ పేర్కొన్నారు. మహిళా సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా ముమ్మిడివరం యాపిల్ స్కూలులో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ డి.జ్వాలాసాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పోలీసుస్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, ఫిర్యాదును ఎలా చేయాలని, ఫిర్యాదును ఎలా అప్‌లోడ్ చేస్తారు. మహిళలకు బెదిరింపు కాల్స్‌ను సెల్ నెట్‌వర్క్ ఆధారంగా గుర్తిస్తారని దానిపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గోదశి పుండరీష్, అధ్యాపకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బాలబాలాజీ స్వామికి ప్రత్యేక పూజలు



మామిడికుదురు, మార్చి 1(ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి బాలబాలాజీ దేవస్థానం శనివారం భక్తులతో కిటకిటలాడింది. శనివారం అర్చకులు స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. వేకువజామున స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించి తొలిహారతిని ఘనంగా ఇచ్చారు. స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. శనివారం స్వామివారిని 4500మంది భక్తులు దర్శించుకుని, 2200మంది స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారని, వివిధఆర్జిత సేవల ద్వారా రూ.2,32,192 ఆదాయం వచ్చిందని సహాయకమిషనర్ ఎం.సత్యనారాయణరాజుతెలిపారు.

మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం

ముమ్మిడివరం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. పోలమ్మ చెరువుగట్టున మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించి కొవ్వొత్తులు వెలిగించి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ముఖ్య అతిథిగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నూటుకుర్తి సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోశాధికారి ఖండవల్లి ఏలియా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొత్తరమూడి శ్రీను, ఎమ్మెస్పీ ముమ్మిడివరం మండల అధ్యక్షుడు ఉండ్రాజవరపు కృష్ణమూర్తి, నలమాటి లంకరాజు, బొమ్మి రామకృష్ణ, సత్తాల సంపదరావు, బడుగు సాయిబాబు, అయినవిల్లి సూర్యారావు, ముంజేటి సత్యనారాయణ, పలివెల నరేష్, మడికి జీవానందం, వంగలపూడి శ్రీను, బొమ్మి శ్రీను, పెదపూడి రుక్మిణి, పలివెల నరేష్ పాల్గొన్నారు.

రామేశ్వరస్వామి ఆలయ హుండీ కానుకల లెక్కింపు

అల్లవరం మార్చి 1 (ఆంధ్రజ్యోతి): శ్రీరామచంద్రునితో శివలింగ ప్రతిష్ఠ జరిగి పురాణ ప్రసిద్ధి పొందిన ఎస్.రామేశ్వరంలో పార్వతీ రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద శనివారం హుండీ కానుకలు లెక్కింపు నిర్వహించారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ జంపా రామలింగేశ్వరరావు, ఈవో సలాది సత్యమహేంద్ర ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ అంగాని రామారావు, కమిటీ సభ్యుల సమక్షంలో ఆలయ హుండీ లెక్కింపు జరిగింది. చొల్లంగి అమావాస్య నుంచి శివరాత్రి వరకు రూ.1,36,281 ఆదాయం వచ్చింది. చైర్మన్ రామారావు, చెక్కా సత్తిబాబు, వైదాడి నాగేశ్వరరావు, అంగాడి శ్రీను, కొల్లు ఏడుకొండలు, చెక్కా నరసింహమూర్తి, ఆలయ పూజార్లు ఫణి, ఉమాశంకర్ పాల్గొన్నారు.

విఘ్నేశ్వరస్వామి అన్నప్రసాద ట్రస్టుకు విరాళం

అయినవిల్లి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): పలివెల గ్రామానికి చెందిన కల్యాణపు హృషిత హర్షిణి కుటుంబ సభ్యులు శనివారం అయినవిల్లి శ్రీవిఘ్నేశ్వ అన్నప్రసాద ట్రస్టుకు రూ.18,906విరాళం అందజేశారు.

పేకాట శిబిరంపై దాడి

ముమ్మిడివరం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): కొమానపల్లిలో ఓ నివాస గృహంలో పేకాట శిబిరంపై ఎస్ఐ డి.జ్వాలాసాగర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టుచేసి, రూ.5,040 ను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఆటో, ట్రాక్టర్ ఢీ: ఆటో డ్రైవర్ మృతి

పి.గన్నవరం, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): ఆటో, ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. మామిడికుదురు మండలం ఈదరాడ గ్రామానికి చెందిన ఇంజరపు దుర్గావెంకటనాగరామకృష్ణ(39) లోడు ఆటోతో ఇంటికి తిరిగి వస్తుండగా పి.గన్నవరం అక్విడెక్టు వద్ద పి.గన్నవరం వైపు వస్తున్న ట్రాక్టరు బలంగా ఢీకొట్టింది. ఆటో డ్రైవర్‌కు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ బి.శివకృష్ణ సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి మృతదేహాన్ని రాజోలు ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

పి.గన్నవరం, ఫిబ్రవరి1(ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందాడు. నరేంద్రపురానికి చెందిన మెల్లం మహాలక్ష్మి(64) ఈనెల24న ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫిట్స్ వచ్చి మంచంపై నుంచి క్రింద పడిపోయాడు. గాయపడిన అతడ్ని బంధువులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాజోలులో భారీ అన్నసమారాధన

రాజోలు, మార్చి 1(ఆంధ్రజ్యోతి): రాజోలు శివాలయం వీధిలో శ్రీవీరభద్ర స్వామి, అయ్యప్పస్వామివార్ల ఆలయాల వద్ద మహాశివరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం అన్నసమారాధన నిర్వహించారు. 6వేల మందికి అన్నప్రసాదం స్వీకరించారని మహాశివరాత్రి కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు తెలిపారు. ఈసందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో వైద్యసేవలందిస్తాం

రాజోలు, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): తాటిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సోంపల్లిలో జాతీయ నాణ్యతా ప్రమాణాలు(ఎన్‌క్యూఏఎస్) సంస్థ నిర్వహించిన తనిఖీలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను వర్చువల్ విధానంలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను, ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ (ఏఏఎం)లో అందుతున్న సేవలను జాతీయస్థాయిలో ఎన్‌క్యూఏఎస్ సంస్థ ప్రతినిధులు క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయి సిబ్బందితో వర్చువల్‌గా వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పొలమూరి శ్యామ్‌బాబు, డాక్టర్ సీహెచ్ ఫణికిరణ్, డాక్టర్ మానససుప్రియ, సూపర్‌వైజర్లు ఎం.ఎలిజబెత్, ఎ.సత్యవతి, ఎం.శ్రీనివాస్, బి.జయకుమారి పాల్గొన్నారు.

అల్లవరంలో ఓపెన్ హౌస్

అల్లవరం మార్చి 1(ఆంధ్రజ్యోతి): అల్లవరం పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.హరీష్‌కుమార్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. గోడిలంక హైస్కూలు విద్యార్థులకు అల్లవరం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పృథ్వీ వైద్య పరీక్షలు చేశారు. పాఠశాలల్లో విద్యార్థినులు ఎదుర్కొనే సమస్యలు, శానిటేషన్, పరిశుభ్రత, అనారోగ్య కారణాలపై సూచనలిచ్చారు. విద్యతో పాటు క్రమశిక్షణ అలవరచుకోవాలని సూచించారు.

శరవేగంగా సీసీ రోడ్డు పనులు



పామర్రులో సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న కూటమి నాయకుడు సూరిబాబు

కె.గంగవరం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని పామర్రు గ్రామంలో సీసీ రోడ్డు పనులు వేగంగా సాగుతున్నాయి. పంచాయతీ భవనం నుంచి నూతనంగా నిర్మించిన సచివాలయం భవనం వరకు రూ.16 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ రహదారిపై నిర్లక్ష్యం వహించడంతో అధ్వానంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీసీ రోడ్డు నిర్మాణాలపై శ్రద్ధ పెట్టింది. సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో వీటి పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం వీటి పనులను టీడీపీ సీనియర్ నాయకుడు ఎం.సూరిబాబు పర్యవేక్షించారు.

భేటీ బచావో...భేటీ పడావో ర్యాలీ



విద్యార్థినిలతో సైకిల్ ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం

రాయవరం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): రాయవరం శ్రీరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భేటీ బచావో భేటీ పడావోలో భాగంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆడపిల్లని చదివించు, ఆడపిల్లని రక్షించు నినాదంతో విద్యార్థినిలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో-2 వై.సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థినిలు, ఉద్యోగులు సైకిల్ ర్యాలీ చేపట్టగా ఎంఈవో దీన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా బాలింతల తల్లులకు బేబి కిట్స్ అందజేయడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విష్ణు, హెచ్ఎం వి.శాంతి సునీత, వీరేంద్ర, సురేఖ, సత్యవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిని జయిస్తే ఉత్తమ ఫలితాలు



విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పెన్నులు అందిస్తున్న మంత్రి సుభాష్

ద్రాక్షారామ, మార్చి1(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించి పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకాంక్షించారు. రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సత్యం ఫౌండేషన్ వాసంశెట్టి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల విజయం కోరుతూ సంకల్ప్-2025 పేరుతో ఫౌండేషన్ ప్రత్యేక మోటివేషన్ ఏర్పాటు చేసింది. విద్యార్థులకు అయినవిల్లి వినాయకుడి గుడిలో పూజలు చేసిన పెన్నులు, స్టడీ మెటీరియల్‌ను మంత్రి పంపిణీ చేశారు. ఇప్పటికే ఫౌండేషన్ 18 మంది విద్యార్థులను దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివిస్తున్న విషయమై ఫౌండేషన్ ఛైర్మన్ సత్యం సేవలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సత్యం ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, డీవైఈవో రామ్ లక్ష్మణ్ మూర్తి, ఎంఈవోలు తాడి వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, నాయుడు మాస్టారు, రాంబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల సైకిల్, బైక్ ర్యాలీ



ఆత్రేయపురం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిపారు. ఆత్రేయపురంలో సైకిల్, బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టారు. ఎంపీడీవో వెంకటరామన్‌తో పాటు వెలుగు, వైద్యశాఖ, హైస్కూల్ ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఆత్రేయపురంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బైక్, సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఆలమూరు, మార్చి 1(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యంపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆలమూరు ఎంపీడీవో ఎ.రాజు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పారిశుధ్య పనితీరును ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్యంపై నిర్లక్ష్యం తగదని పారిశుధ్యం సక్రమంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాల్లోని వారికి అవగాహన కల్పించాలని ఎంపీడీవో కోరారు. సందిపూడిలో సర్పంచ్ తోట భవానీవెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్.వీర్రాజు పలువురు సిబ్బందితో కలసి పారిశుధ్య పనితీరును పరిశీలించి పలువురికి అవగాహన కల్పించారు.



సందిపూడిలో పారిశుధ్య స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజు



రాయవరంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

వర్గీకరణకు అమరులైన వారి త్యాగాలు చిరస్మరణీయం



కొత్తపేటలో మాదిగ అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రాయవరం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలు చిరస్మరణీయమని సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకుడు మందపల్లి కొండలరావు అన్నారు. శనివారం రాయవరంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు లంక చందు ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. తొలుత అంబేడ్కర్, జగజ్జీవన్‌రామ్ చిత్రపటాలకు, వర్గీకరణకు అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో చంద్రమళ్ల సంజయ్‌రాజు, చంద్రమళ్ల సునీల్, కందుకూరి గంగరాజు, చంద్రమళ్ల అబ్బులు తదితరులు పాల్గొన్నారు

కొత్తపేట(ఆంధ్రజ్యోతి): మాదిగ వర్గీకరణ పోరులో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు శనివారం పాతబస్టాండ్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో తొత్తరమూడి శ్రీను, ఉందుర్తి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం

ఘనంగా కనకదుర్గమ్మ జాతర

రావులపాలెం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరప్పాడులో కనకదుర్గమ్మ జాతరను శనివారం ఘనంగా జరిపారు. ఈసందర్భంగా అమ్మవారి జాతరను పురస్కరించుకుని గరగనృత్యాలు, డప్పు వాయిద్యాలు, విచిత్ర వేషాధారణల మధ్య అమ్మవారి జాతరను ఆలయ కమిటీ సభ్యులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

శిథిల భవనాల్లోనే ఇంటర్ పరీక్షలు

• రెండు దశాబ్దాల క్రితమే వాడొద్దని చెప్పిన ఆర్‌అండ్‌బి అధికారులు • ఆందోళనలో ఇంటర్ విద్యార్థులు, తల్లిదండ్రులు • నాలుగు కాలేజీలకు ఇక్కడే ఇంటర్ పరీక్షలు • సెంటర్ మార్చాలని వినతి





ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఊడిపోయిన పైకప్పు, బీటలు తీసిన గోడ

ఆలమూరు, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఎప్పుడో రెండు దశాబ్దాల క్రితమే ఈ భవనాలను ఉపయోగించవద్దని ఆర్‌అండ్‌బీ అధికారులు తేల్చి చెప్పారు. అయినప్పటికీ అదే భవనాల్లో ఇంటర్ క్లాసులతోపాటు పలు కాలేజీ విద్యార్థులకు ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ భవనాలు మరెక్కడో కాదు...ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో దర్శనమిస్తున్నాయి. శనివారం నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ సెంటర్‌గా కేటాయించారు. ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీతో పాటు కపిలేశ్వరపురం మండలం అంగర, ఆలమూరు జడ్పీ గరల్స్ హైస్కూల్, చెముడులంక శ్రీఈశ్వర్ విద్యాలయం విద్యార్థులు 398 మంది ఇక్కడ ఇంటర్ పరీక్షలు రాస్తున్నారు. ఈ భవనాలను దాదాపు వందేళ్ల క్రితం నిర్మించారు. ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోసం ఇక్కడ వీటిని నిర్మించారు. 1978లో ఆలమూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రారంభించారు. అప్పట్లో హైస్కూల్ భవనాలు ఇంటర్మీడియట్‌కు కేటాయించి హైస్కూల్‌కు అదనపు తరగతి గదులు నిర్మించారు. అప్పటి నుంచి ఇదే భవనాల్లో ఇంటర్ క్లాసులు నడుస్తున్నాయి.

ఓఎన్జీజీ తవ్వకాలతో శిథిలమైన భవనాలు: ఆలమూరు పరిసర ప్రాంతాల్లో 1992 నుంచి ఓఎన్‌జీసీ కార్యకలాపాలు ప్రారంభించింది. చమురు, గ్యాస్ అన్వేషణలో భాగంగా సర్వే జరిపారు. ఇందులో భాగంగా భూమి లోపలకు బోరు వేసి అక్కడ బాంబులతో పేల్చడం వల్ల ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవనాలతోపాటు అనేక గ్రామాల్లోని ఇళ్ల గోడలు బీటలువారడంతో పాటు శిథిలమయ్యాయి. ఆలమూరు హైస్కూల్‌కు వందేళ్ల క్రితం నిర్మించినవి కావడంతో భవనాలు బీటలు వారినప్పటికీ అలాగే ఉన్నాయి. అప్పటి నుంచి కాలేజీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించి ఇంటర్ క్లాసులు నిర్వహిస్తున్నారు.

అధికారులు చెప్పినా కొనసాగింపు: ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవనాలు శిథిలావస్థకు చేరాయని అక్కడ క్లాసులు నిర్వహించడం శ్రేయస్కకరం కాదని రోడ్డు భవనాల శాఖ అధికారులు తేల్చి చెప్పారు. కొత్త భవనాల నిర్మాణానికి నిధుల కొరత కారణంగా ఇదే భవనాల్లో క్లాసులు నిర్వహిస్తున్నారు. ఈ భవనాల్లో క్లాసులు నిర్వహించడం ప్రమాదకరమని అనేకసార్లు ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో విద్యార్థులు అందోళన చేపట్టినా ఫలితం లేకపోయింది.

ఇంటర్ విద్యార్థులు ఆందోళన: ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్యార్థులతోపాటు ఇక్కడ సెంటర్ ఇవ్వడం వల్ల నాలుగు కాలేజీల్లోని విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాస్తున్నారు. దాదాపు నాలుగు వందల మంది ఇక్కడ పరీక్షలకు సెంటర్ కేటాయింపు చేశారు. ఇక్కడ భవనాలను చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు శిథిల భవనాలను చూసి ఆందోళన చెందుతున్నారు. శిథిల భవనాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహించడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్ పరీక్ష రాస్తున్న విద్యార్థులకు మరో ప్రాంతంలోనైనా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

తొలిరోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం



రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసి బయటకు వస్తున్న ఇంటర్ విద్యార్థులు

ఆలమూరు, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శనివారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొదటి రోజున ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీతోపాటు అంగర శ్రీసిద్ధార్థ కాలేజీ, చెముడులంక శ్రీఈశ్వర్ విద్యాలయం, జడ్పీ గరల్స్ హైస్కూల్ ఆలమూరుకు చెందిన 398 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్షలు ఏర్పాటు చేశారు. ఆలమూరు ఎస్ఐ ఎం.అశోక్ అధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

కె.గంగవరం(ఆంధ్రజ్యోతి): మండలంలోని పామర్రు జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. తొలిరోజు 62 మంది రాయాల్సి ఉండగా ఒకరు ఆప్సెంట్ అయ్యారని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు.

రాయవరం(ఆంధ్రజ్యోతి): రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా సాగాయి. రాయవరం జూనియర్ కళాశాల, స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. సజావుగా సాగాయని చీఫ్ సూపరింటెండెంట్ డీవీవీ నాగేశ్వరరెడ్డి తెలిపారు.

రావులపాలెం(ఆంధ్రజ్యోతి): రావులపాలెంలో శనివారం ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 345 మంది 299 హాజరయ్యారు. సత్యసాయి విద్యా సంస్థల్లో 405 మందికి 382 మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రిన్సిపాల్ సూర్యనారాయణరెడ్డి తెలిపారు.

మండపేట(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఇంటర్ తొలిరోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని ఆరు సెంటర్లలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో తొలిరోజు పరీక్షల్లో 2138 మంది రాయాల్సి ఉండగా, 147 మంది హాజరు కాలేదు. కేవలం 1991 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని అధికారులు తెలిపారు.

ద్రాక్షారామ(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురంలో ఇంటర్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. అయిదు కళాశాలల్లో 1,722 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 1638 మంది హాజరయ్యారు. 84 మంది పరీక్షలకు హాజరుకాలేదు. కృత్తివెంటి పేర్రాజు పంతులు జూనియర్ కళాశాలలో ఇంటర్‌తోపాటు వృత్తివిద్యా కోర్సుల విద్యార్థులు కూడా పరీక్షలకు హాజరయ్యారు. వికాస్ జూనియర్, నారాయణ జూనియర్, మోడరన్ జూనియర్, వీఎస్ఎం కళాశాలలో తొలిరోజు పరీక్షలు సజావుగా ముగిశాయి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలతో నిఘా, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘనంగా బసవేశ్వరస్వామి సంబరం

కపిలేశ్వరపురం, మార్చి 1(ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంగరలో బసవేశ్వరస్వామి సంబరం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీవిజయదుర్గా వీరనాట్య బృందం అద్దంపల్లి వారిచే రామేశ్వరపు వెంకట్రావు అండ్ సన్స్ ఆధ్వర్యంలో వీరనాట్యం, పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం బి.కొండేపాడు వారిచే కాళికానృత్యం నిర్వహించారు. కుడకా వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు సన్స్ సౌజన్యంతో అంగర గ్రామానికి చెందిన సాయి, రామ్ వారిచే సింగారిమేళం (కేరళ వాయిద్యం)లతో కొమరిపాలెం వారిచే బాణసంచా మధ్య పలు సాంస్కృతిక కార్యక్రమాలతో బసవేశ్వరస్వామి సంబరాన్ని వైభవంగా జరిపారు. స్వామివారికి అరటిపండ్లు, గెలలు సమర్పించి మొక్కుబడులు చెల్లించారు. కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ వీర్రాజు మృతి

కపిలేశ్వరపురం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని నేలటూరు గ్రామానికి చెందిన చేనేత నాయకుడు, మాజీ ఎంపీటీసీ చల్లా వీర్రాజు(75) శనివారం మృతి చెందారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో రాజమహేంద్రవరంలో చికిత్స పొందుతూ మరణించారు. 1988లో నేలటూరు ఎంపీటీసీగా ఎంపికయ్యారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చేనేత సంక్షేమానికి కృషి చేసిన వీర్రాజు మృతిపట్ల ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, జడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, మాజీ జడ్పీటీసీ చుండ్రు చిట్టిబాబు తదితరులు సంతాపం తెలిపారు.

విద్యార్థులకు కళ్లజోళ్లు అందజేత

ద్రాక్షారామ, మార్చి 1(ఆంధ్రజ్యోతి):ద్రాక్షారామ పీహెచ్‌సీ పరిధిలో రాష్ట్రీయ బాల్ స్వస్త్యాలో భాగంగా హసన్‌బాద జడ్పీహెచ్ఎస్, ఎంపీపీ యూపీ స్కూల్ ఆదివారపుపేట, అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు 53 మంది విద్యార్థులకు శనివారం కళ్లజోళ్లు అందించారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి ఎస్‌వీవీ సత్యనారాయణ, పర్యవేక్షకుడు నార్ని గంగాధర్, హెల్త్ అసిస్టెంటు శ్రీనివాసు, ఏఎన్ఎం జీవీ రమణ, నాగవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక వైద్య శిబిరం

మండపేట, మార్చి 1(ఆంధ్రజ్యోతి) మండపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. సత్యశ్రీ రోడ్డులో వున్న లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించే వైద్య శిబిరంలో అనపర్తి సీడీఆర్ ఆసుపత్రి వైద్యులు నిర్మల, అరుణదేవి, కర్రి బాంధవి సేవలు అందిస్తారని తెలిపారు. వివరాలకు 9738134567లో సంప్రదించాలన్నారు.



బీటలుబారిన పొలంలో కూర్చుని నిరసన తెలుపుతున్న రైతులు

మురుగు కాలువలకు క్రాస్‌బండ్ వేయాలి

కె.గంగవరం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని యండగండి నీటి సంఘం పరిధిలో పామర్రు గ్రామానికి చెందిన రావిడొడ్డి పొలం బీటలు బారిన విషయాన్ని ఇటీవల ఆంధ్రజ్యోతి వెలుగులోకి తెచ్చింది. దీనిపై యండగండి నీటి సంఘం అధ్యక్షుడు ఆచంట శ్రీను శనివారం రైతులతో కలిసి బీటలు బారిన పొలాన్ని పరిశీలించారు. నీటి ఎద్దడిపై రైతుల పడుతున్న ఇబ్బందులు వివరించారు. పామర్రు లో రావిడొడ్డి, లంకపొలాలకు నీరు అందడం లేదని, పొలాలు బీటలు బారుతున్నాయని, నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ఒక రైతుగా ఈ బీటలు బారిన పొలం చూస్తుంటే కడుపు తరుక్కు పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పొలానికి తక్షణమే సాగునీరు అందించాల్సిందేనన్నారు. అక్కడి నుంచే కోటిపల్లి ఇరిగేషన్ డీఈ వీవీ రామకృష్ణతో మాట్లాడారు. సమస్య తీవ్రతను వివరించారు. తక్షణమే వంతు ఇచ్చి నీటిని విడుదల చేయాలని కోరారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరించకపోతే రైతులతో కలిసి కలెక్టర్‌ను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

యూనివర్సిటీ స్టాడింగ్ కౌన్సిల్‌గా విజయశాంతి



ఆత్రేయపురం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలం అంకంపాలెంనకు చెందిన నిమ్మగడ్డ విజయశాంతి న్యాయవాదిగా చేస్తున్నారు. హైకోర్టులో రాయలసీమ స్టాడింగ్ కౌన్సిల్‌గా నియమితులయ్యారు. హైకోర్టు అడ్వకేట్‌గా పని చేస్తున్న ఈమెకు కౌన్సిల్‌లో నియామకానికి కృషి చేసిన సీఎం చంద్రబాబు, రాష్ట్ర మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామానికి చెందిన విజయశాంతి నియామకంపై టీడీపీ గ్రామ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, టీడీపీ గ్రామ అధ్యక్షులు కుడప కృష్ణమూర్తి, సర్పంచ్ ఎం.రాజు, తెలుగు రైతు మండల అధ్యక్షుడు కురటూరి వరప్రసాద్ తదితరులు నియామకంపై హర్షం వ్యక్తం చేశారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

రావులపాలెం, మార్చి 1(ఆంధ్రజ్యోతి): రావులపాలెంలోని జడ్పీ బాలికల పాఠశాల వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా సీడీపీవో ఏ.గజలక్ష్మి పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.



రావులపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



వాడపాలెంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి

కొత్తపేట, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం వాడపాలెంలో ఆయన స్వగృహం వద్ద ప్రజాదర్బార్ నిర్వహించగా 51 వినతులు వచ్చాయి. వీటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిశీలిస్తానన్నారు. కార్యక్రమంలో వాడపాలెం సర్పంచ్ త్సామాబాబు, బండారు బుల్లితాత, రెడ్డి తాతాజీ, తదితరులు పాల్గొన్నారు.



శనేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

స్వామివారి ఒకరోజు ఆదాయం రూ.1.18 లక్షలు

కొత్తపేట, మార్చి 1(ఆంధ్రజ్యోతి): మందపల్లి శనేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే స్వామివారి సర్వదర్శనాలు, తైలాభిషేకాలకు బారులుతీరారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ సేవల ద్వారా స్వామివారికి రూ.1,18,735 ఒకరోజు ఆదాయం వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

పారిశుధ్యం మెరుగునకు ప్రజలు సహకరించాలి

కమిషనర్ రంగారావు వినతి

మండపేట, మార్చి1(ఆంధ్రజ్యోతి): మండపేటలో ఆస్తిపన్నుల వసూళ్లకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేశామని మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు తెలిపారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలని ఆయన కోరారు. మండపేటలో పారిశుధ్యం మెరుగునకు ప్రజలు సహకరించాలన్నారు. పట్టణంలోని 28వ వార్డు గాంధీనగర్, రైతుబజారు ఏరియాల్లో శనివారం ఆయన పర్యటించారు. ఆయన వెంట సచివాలయ ఉద్యోగులు తదితరులు వున్నారు.

మాదిగ అమరవీరుల త్యాగం వృథాకాదు

మండపేట, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఏబీసీడీ వర్గీకరణ కోసం ప్రాణత్యాగం చేసిన మాదిగ అమరవీరుల త్యాగం వృథా కాదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దూళి జయరాజు అన్నారు. అమరవీరుల దినోత్సవాన్ని కృష్ణాటాకీస్ వద్ద వున్న ఎమ్మార్పీఎస్ స్థూపం వద్ద శనివారం జరిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, డాక్టర్ దూలపల్లి సుబ్బారావు తదితరులు అమరవీరుల త్యాగాలను కొనియాడారు. అమరులైన వారి చిత్రపటాలకు పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో వికలాంగ సంఘ అధ్యక్షుడు షేక్‌నబీ, రెల్లి సంక్షేమ సంఘ అధ్యక్షుడు బి.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వడయార్ శిల్పశాల వద్ద మాజీ సీఎం సంజీవయ్య విగ్రహాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మాజీ సీఎం సంజీవయ్య విగ్రహం పనులు పరిశీలన

కొత్తపేట, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ప్రముఖ శిల్పి రాజకుమార్ వడయార్ చేతుల మీదుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం దామోదరం సంజీవయ్య కాంస్య విగ్రహం రూపుదిద్దుకుంటోంది. దీన్ని పరిశీలించేందుకు శనివారం ఆయన సోదరుడి కుమారుడు దామోదర్ రంగయ్య నేషనల్ లా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాష్‌రావు కుటుంబ సభ్యులతో శిల్పశాలకు విచ్చేశారు. ఈ విగ్రహాన్ని విశాఖపట్నం సబ్బవరం మండలం అస్కపల్లి గ్రామంలో ఉన్న దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీలో ఆగస్టులో జరిగే యూనివర్శిటీ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని యూనివర్శిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.

శ్రీచైతన్య విదార్థుల ప్రాజెక్టులకు బహుమతులు

మండపేట, మార్చి 1(ఆంధ్రజ్యోతి) తాపేశ్వరం శ్రీచైతన్య పాఠశాల విద్యార్థుల ప్రాజెక్టులకు నాసా స్పేస్ రీసెర్చ్ సెంటర్‌లో స్పేస్ ఎన్విరాన్‌మెంట్‌లో వ్యవసాయ విభాగానికి అవార్డులు దక్కాయని ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలిపారు. జోనల్ లెవెల్‌లో రెండోస్థానం దక్కిందన్నారు. కార్యక్రమంలో కిరణ్‌పాండే, డీన్‌రాఘవరెడ్డి, సి.ఇన్‌చార్జీ మల్లికార్జున, ఉపాధ్యాయులు వున్నారు.